ANDHRA JYOTI, Vijayawada. Regd. No H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 : సంచిక 344 | విజయవాడ, జూన్ 15, 1968 శనివారం | 6 పేజీలు : 12 పైసలు

పున: ప్రారంభం 1968 జూన్ 17
ప్రగతి నికేతన్
వసతి విద్యాలయము
సూర్యారావుపేట
విజయవాడ-2.
నర్సరీ, 1వ తరగతి వరకు
కిండర్‌గార్టెన్ తరగతులు
మెట్రిక్ తరగతులు కలవు
తరగతులలోకి
(1వ ఫారముతో సహా)
ప్రవేశము జూన్ 6వ ప్రారంభం.
చక్కని హాస్టలు వసతి కలదు • గట్టుపరిమితము • ప్రాస్పక్టస్ ఉచితము.
ప్రిన్సిపాల్: యలమంచిలి చంద్రశేఖర్, M.A., B.Ed., L.S.G.D.

వ్యవసాయరంగంలో అదనపు పెట్టుబడి సమీకరణ

ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్రప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ సూచన

మొన్న హిమాచల్ ప్రదేశ్ వెళ్లినప్పుడు ఒక అగ్రశ్రేణి స్థావరంలో సైనికులనుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

లాటరీల నిర్వహణ, డిపాజిట్ల సేకరణవంటి ప్రత్యేక పథకాల అమలు విషయమై పరిశీలనకు విజ్ఞప్తి

రానున్న అయిదేళ్ల ఆదాయ, వ్యయాల ఎస్టిమేట్లను జూన్ ఆఖరులోగా అందజేయాలని కూడా అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 14—

చతుర్థ ప్రణాళిక ప్రాతిపదికలలో సూచించిన విధంగా జాతీయ ఆదాయాన్ని అయిదు నుంచి ఆరు శాతం వరకు పెంపొందించడానికై అదనపు పెట్టుబడులను విశేషంగా సమీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలను తీసికొనడం అత్యవసరమని ప్లానింగ్ కమిషన్ సూచించింది.

రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన ఒక లేఖలో ప్లానింగ్ కమిషన్ ఈ సూచన చేసింది.

చతుర్థ ప్రణాళిక ప్రథమ ప్రాతిపదికలను క్రిందటి నెలలో జాతీయాభివృద్ధి మండలి పరిశీలించింది.

వచ్చే దంవత్సరం ఏప్రిల్‌నుంచి అయిదేళ్ళ వరకు రెవిన్యూ, పెట్టుబడి ఖాతాలలో లభించగల ఆదాయానికి ప్రణాళికేతర వ్యయానికి సంబంధించిన, సమగ్రమైన ఎస్టిమేట్లను ఈ నెల ఆఖరునాటికి పంపాలని టాడా రాష్ట్ర ప్రభుత్వాలను ప్లానింగ్ కమిషన్ కోరింది.

1969-74 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభు

(మిగతా 2 వ పేజీలో)

స్థానిక సంస్థలనుంచి కౌన్సిల్‌కు ఎన్నికలు

ఫలితాలు తెలిసిన ఆరు స్థానాలలో అయిదు కాంగ్రెసు పార్టీ కైవసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14—

రాష్ట్ర శాసనమండలికి ఏడు స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచి ఎన్నికలు జరగగా, అయిదింటి ఫలితాలు నేడు వెల్లడైనవి.

ఈ నియోజకవర్గాల నుంచి ఎన్నిక కావలసిన ఆరు స్థానాలలో అయిదింటికి కాంగ్రెసు గెలుచుకున్నది. ఆరవ స్థానానికి నల్గొండ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్నికైనారు.

ఎన్నికైన అభ్యర్థులు వీరు: శ్రీ రింధా రెడ్డి, నిజామాబాద్; శ్రీ ఎం. చెన్నకేశవ రెడ్డి, కరీంనగర్; శ్రీమతి కనకరత్నమ్మ, వరంగల్లు; శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, శ్రీ పి. వెంకటప్పయ్య నాయుడు, శ్రీకాకుళం; శ్రీ జి. రామిరెడ్డి, నల్గొండ.

ఇంకా విశాఖపట్నం, ఆదిలాబాద్ నియోజక వర్గాల ఫలితాలు వెల్లడి కావలసివున్నది. ఈ రెండింటికాను రేపు ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

ప్రమాదాల నివారణకు ప్రత్యేకపు సిబ్బంది

విజయవాడలో ట్రాఫిక్ నిబంధనల అమలుకు పోలీసు అధికారుల శ్రద్ధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 14—

పట్టణంలో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకుగాను నేటి నుంచి పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించి తగు చర్యలు గైకొనుటకు ఒక నిర్ణయానికి వచ్చారు.

ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ అధ్వర్యాన ఒక పోలీసు వ్యాను సిబ్బందితో రాత్రి, పగలు పట్టణమంతా తిరుగుతూ తగు చర్యలు గైకొనగలరని పట్టణ శాంతి భద్రతల సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు.

సాయంత్రం అయిదు గంటలనుంచి రాత్రి ఎనిమిది గంటలవరకు రద్దీ సమయంలో అదనంగా పోలీసు సిబ్బందిని నియమించి రోడ్డు నియమాలను మోటారు వాహనాలు ఉల్లంఘించకుండా చూడడం జరగగలదని అన్నారు. ఆ సమయంలో ఒక పోలీసు అధికారి ప్రత్యేకంగా కార్యక్రమాన్ని కొనసాగించగలరని ఆయన తెలియజేశారు.

నేటి బస్సులు, లారీలు, చిన్నకార్లు, నిర్ణీత వేగంతో పట్టణ సరిహద్దులలో నడపని పక్షం వారిపై తగు చర్యలు గైకొనగలమని అన్నారు. రద్దీ ఎక్కువగా వున్న ప్రాంతాలలో వాహనాలు ఒక దాన్ని మరి ఒకటిఅధిగమించిపోయే పద్ధతికిస్వస్తి చెప్పవలమని, అట్టిచర్యలు గైకొనడంవల్ల ప్రమాదాలు తగ్గగలవని ఆయన వెల్లడించారు.

రద్దీ ప్రదేశాలలోని రోడ్లను వెడల్పు చేయాలని పేవ్‌మెంట్స్‌ను ఆక్రమించిన దుకాణాదారులను తొలగించుటకు మున్సిపల్ అధికారులు సహకరించిన పక్షంలో పట్టణంలోని ట్రాఫిక్‌ను సరియైన రీతిలో పెట్టుటకు ఎంతోకాలం అవసరం లేదని అన్నారు. పౌరులు కాలిబాటలపై నడిచే పద్ధతిని అలవాటు చేసుకుంటే ప్రమాదాలు తగ్గగలవని ఆయన అన్నారు.

రోడ్డు నిబంధనలను ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు గైకొనబడతాయని అన్నారు. రోడ్డు నియమాలను పూర్తిగా పాటించేలా చూడడానికు పట్టణంలో ఈ పద్ధతికొనసాగగలదని శ్రీ నాగయ్య వెల్లడించారు.

విజయవాడలో రోడ్డు ప్రమాదాలు

విజయవాడ, జూన్ 14— గాంధినగర్‌లో నిన్న సాయంత్రం ఒక సిటీ బస్‌కు లారీ డీకొనడం జరిగినది. డ్రైవర్లకు గాయాలు తగిలాయని తెలుస్తోంది.

నిన్న రాత్రి గాంధినగరంలో ఒక లారీకు రిక్షాను డీకొనడం జరిగింది. రిక్షాలోని ఇద్దరు రోడ్డుమీద పడిపోయారు. వారికి గాయాలలో వున్న అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

నేటి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గవర్నర్‌పేటలో రాణా ప్రతాప్ చేసింది.

నాగపూరులో చెదురు మదురుగా అల్లర్లు

కత్తిపోట్లవల్ల ఒకని మృతి

నాగపూరు, జూన్ 14 —నేటి ఉదయం ఇక్కడ పంచపోలి ప్రాంతంలో ముగ్గురు కత్తిపోట్లకు గురికాగా, ఒకరు వెంటనే మరణించారు. మిగిలిన ఇద్దరు ఆసుపత్రిలో చేరారు.

అజ్నీ ప్రాంతంలో నేటి ఉదయం దుండగులెవరో ఒక ఇంటికి నిప్పు పెట్టగా కొన్ని ఇళ్ళు వరకురామ్‌ప్రీతి అయ్యాయి.

నిన్నరాత్రి నుంచి ఇవి మినహాగా అవాంఛనీయ సంఘటనలు ఏవీ జరిగినట్టు సమాచారం అందలేదని పోలీసులు తెలియజేశారు.

మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. వాంఖేడే నేటి ఉదయం విలేకరులతో మాట్లాడుతూ, నగరంలో తిరిగి యథాస్థితి నెలకొన్నట్టు తెలియజేశారు. ప్రభుత్వకార్యాలయాలు యథావకారం పనిచేస్తున్నవని, జౌళి మిల్లులలో నిన్నటికంటె ఎక్కువ మంది కార్మికులు పనులలోకి హాజరయ్యారని ఆయన చెప్పారు.

నేటి ఉదయం కత్తిపోట్లకు లోనై ఒక వ్యక్తి మరణించడంతో నగరంలో సోమవారం నుంచి జరిగిన అల్లర్లలో మృతుల సంఖ్య 29 కి పెరిగింది. పోలీసులు ఇంత వరకు 582 మందిని అరెస్టుచేసి, మరి నూటమంది పై నిర్బంధాలు విధించారు.

బ్రిటిష్ ఉపఎన్నికలో లేబర్ పార్టీ ఓటమి

లండన్, జూన్ 14— ఉత్తర ఇంగ్లండ్‌లో ఓల్డ్ హోమి నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో బ్రిటిష్‌పాలక పక్షమైన లేబర్‌పార్టీ అభ్యర్థిని కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థి ఓడించారు.

ఓటర్లలో నూటికి 17 వంతులమంది ప్రభుత్వానికి వ్యతిరేకంగాఉన్నారన్న ఊహాగానాలు నిజమని ఈ ఉపఎన్నిక ఋజువు చేసింది.

లోకంతీరు

"ఇదివరకు పదివేల కట్నం ఇవ్వలేమన్నవారు ఇప్పుడు ముప్పయి వేలు ఇస్తామంటున్నారు. దొంగనోట్లేమో !"

"నాపై ఆరోపణలకు ఎట్టి ఆధారాలు లేవు"

తన సస్పెన్షన్ పార్టీ నిబంధనలకు విరుద్ధమని శ్రీ బి. డి. శర్మ ప్రకటన

చండీఘర్, జూన్ 14—

తాను పార్టీ నిధులను దుర్వినియోగం చేసినట్టు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్టు హరియానా పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ రామ్‌కిషన్‌గుప్తా చేసిన ఆరోపణలను మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌దయాళ్ శర్మ త్రోసిపుచ్చారు.

శ్రీ శర్మ పత్రికలవారితో మాట్లాడుతూ తనపై ఆరోపణలకు ఆధారాలు లేవని, పార్టీ నుంచి తనను సస్పెండ్ చేస్తూ శ్రీ గుప్తా గైకొన్న చర్య న్యాయ విరుద్ధమైనదని, పార్టీ నిబంధనల ప్రకారం సంస్థ ఎన్నికలు ప్రారంభమైనప్పుడు సభ్యత్వం నుంచి ఎవరినీ సస్పెండ్ చేయరాదని అన్నాడు.

తనపై ఆరోపణలు చేస్తూ శ్రీ గుప్తా పంపిన లేఖ తనకు అందినదని, దానికి తన సమాధానాన్ని జోడించి ఎ. ఐ. సి. సి. కి పంపగలనని శ్రీ శర్మ వివరించాడు.

48 మంది కాంగ్రెసు శాసన సభ్యులతో 40 మంది తనను బలపరుస్తున్నారని, దీన్నిబట్టి తనకుపార్టీలో ఎంతబలంకలదో తెలుసుకొనవచ్చునని శ్రీ శర్మ అన్నాడు.

మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిని తాను వ్యతిరేకించిన పక్షంలో అంత మెజారిటీ తనకు ఎలా లభించగలదని అయన ప్రశ్నించాడు.

కాంగ్రెసు అధ్యక్షుని నియుపుదల ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 14— శ్రీ శర్మ సస్పెన్షన్‌ను నిలుపుదల చేస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఉత్తర్వును నిన్న చండీఘర్ పంపాడు.

శ్రీ శర్మను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పి.సి.సి. అధ్యక్షుడు తీసుకొన్నచర్య ఎ. ఐ. సి. సి. వర్గాలలో అగ్రహాన్ని కలిగించినదని ఇక్కడ అనుకుంటున్నారు.

నెలరోజుల క్రితం జరిగిన ఎన్నికల సందర్భంగా శ్రీ గుప్తా ఏదైనా చర్య గైకొనాలని భావించిన పక్షంలో దాన్ని ఏ. సి. సి కార్యవర్గానికి సమర్పించడానికి తగిన వ్యవధి కలదని ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 14—విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 106

హైదరాబాద్ ఉష్ణోగ్రత 96.8

ఫారన్ హీట్ డిగ్రీలు.

చైనాలో కొత్తగా ఏరివేత కార్యక్రమం

మావో నూతన సూక్తుల పర్యవసానం

న్యూఢిల్లీ, జూన్ 14—

మావో నేతృత్వం ప్రచారం చేస్తున్న కొత్త ప్రబోధాల పర్యవసానంగా రాష్ట్ర స్థాయిలోను, స్థానిక స్థాయిలలోని విప్లవ సంఘాలలో ఏరివేత కార్యక్రమం ప్రారంభంకానున్నట్టు సాంస్కృతిక విప్లవం నాయకులు వివరించినట్టు టాస్ ప్రకటించింది.

కమ్యూనిస్టు పార్టీ ప్రజల ప్రయోజనాలను రక్షిస్తున్నదని, కొమింటాంగ్ పరిపాలన ప్రజలను అణగద్రొక్కుతుందని, కమ్యూనిస్టుపార్టీ కి, కొమింటాంగ్‌కు మధ్య ముఖ్య వ్యత్యాసం ఇదేనని మావో ప్రచారం చేస్తున్న కొత్త సూక్తులలో వివరించడం జరిగింది.

చైనాలోని ప్రస్తుతపరిస్థితికి, ఈ సూక్తులకు ఎట్టి పొంతన లేనప్పటికీ, "సాంస్కృతిక విప్లవం అభివృద్ధిలో ఈ సూక్తికి ఇదో దిక ప్రాముఖ్యత" వున్నట్టు మావో వర్గీయులు ప్రచారం చేస్తున్నారు.

వివిధ రాష్ట్రాలలో ఏర్పరచిన "విప్లవ సంఘాల" పరీక్షకు ఇదొక నిదర్శనంగా విని యోగపడగలదని మావో వర్గీయులు విశ్వసిస్తున్నారు.

శాసనమండలి ఎన్నికలు

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శ్రీ గుంటూరు బాపనయ్య పోటీ

విజయవాడ, జూన్ 14 —అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనమండలికి జరిగే ఎన్నికలలో అతివాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ గుంటూరు బాపనయ్యను నిర్ణయించారు.

భూమి శిస్తు హెచ్చింపు చట్టంపై హైకోర్టు నిర్ణయం

సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనడానికి అనుమతి నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14 — 1967 ఆంధ్రప్రదేశ్ (భూమిశిస్తు హెచ్చింపు)చట్టం చెల్లగలదని తీర్పునిస్తూ గత మార్చి నెలలో హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకొనడానికి అనుమతి నీయవలసిందిగా కోరుతూ లంక తాతయ్య, మరికొందరు దాఖలు చేసుకొన్న అనేక పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు త్రోసిపుచ్చింది.

చీఫ్ జస్టిస్ పి. జగన్మోహనరెడ్డి, జస్టిస్ ఎ. కుప్పుస్వామిలు నేడు తీర్పు చెబుతూ, ఇందులో న్యాయశాస్త్ర సంబంధమైన విచారాంశం ఏమీ లేదని వివరించారు.

1968 జూన్ 15 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
సంగతి : మ॥ 11-00 దనిష్ట : రా॥ 10-21
వర్జ్యం : తె॥ 6-41 నుంచి

1968 జూన్ 16 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
షష్ఠి : మ॥ 12-09 శతభిషం : రా॥ 10-47
శే.వర్జ్యం : ఉ॥ 7-19 వరకు
తె. 5-31 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందాన్ని అధిక సంఖ్యాక బలంతో ఆమోదించింది. ఈ విధంగా జరుగుతుందని అనుకున్నదే. ఇందులో విశేషమేమీ లేదు.

పదేళ్ల పాటు తర్జన భర్జనలు పడిన తర్వాత అమెరికా, రష్యా, బ్రిటన్‌లు ఎలాగైతేనేమి ఈ ఒప్పందం ముసాయిదాను సిద్ధం చేశాయి. దాన్ని సమితి సభ్య దేశాలన్నిటిచేత ఆమోదింపజేయాలని చాలా కృషి చేశాయి. అగ్ర రాజ్యాలుగా తమ యావచ్ఛక్తిని ఇందుకు వినియోగించాయి. కొన్నిటికి నచ్చచెప్పాయి; హామీ లిచ్చాయి. మరి కొన్నిటిని బెదిరించాయి. మొత్తంమీద 95 దేశాల వోట్లను తమ ఒప్పందానికి సంపాదించ గలిగాయి.

ఈ 95 దేశాలలో చాలా వాటికి అణ్వస్త్రాలను స్వయంగా తయారుచేయగల సాంకేతిక శక్తి లేదు, ఆర్థిక శక్తి లేదు. అందుచేత అవి ఈ ఒప్పందానికి అంగీకరించడం వల్ల నష్టపోయేదేమీ లేదు.

నాలుగు దేశాలు - అల్బేనియా, క్యూబా, టాంజానియా, జాంబియా - ఒప్పందానికి వ్యతిరేకంగా వోటు చేశాయి. వాటి వ్యతిరేకత మొదటినుంచి తెలిసినదే.

పోతే, 21 దేశాలు ఎటూ వోటుచేయకుండా తటస్థంగా వూరుకున్నాయి. వీటిలో అణ్వస్త్రాలు తయారు చేయగలిగిన కొన్ని దేశాలే కాక, ఇదివరకే తయారుచేసిన ఫ్రాన్సుకూడా వున్నది. ఫ్రాన్సు మొదటినుంచి విరాయుధీకరణ చర్చలకు దూరంగా వుంటున్నది.

తటస్థంగా వూరుకున్న దేశాలలో ఇండియా ఒకటి. ఇండియాను ఒప్పందానికి ఒప్పించాలని అగ్రరాజ్యాలు చాలా ప్రయత్నించాయి. ఒత్తిడి తీసుకువచ్చాయి. అయినప్పటికి ఇండియా అంగీకరించలేదు.

ఒప్పందంలోని కొన్ని లోపాలను ఇండియా మొదటినుంచి ఎత్తిచూపుతున్నది. ఒప్పందం అణ్వస్త్ర రహిత రాజ్యాలకు న్యాయం చేకూర్చేదిగా లేదు. అది పూర్తిగా అణ్వస్త్ర రాజ్యాలకు అనుకూలంగా వున్న ఒప్పందం.

దాంలో అణ్వస్త్ర రాజ్యాలు తమ అణ్వాయుధ సంపత్తిని పెంచుకోకుండా విరోధించే నిబంధన ఏదీ లేదు. తమ ఇష్టంవచ్చినట్టు తమ బలాన్ని పెంచుకోవచ్చు. ప్రస్తుతం అణ్వాయుధాలు లేని దేశాలు మాత్రమే వాటిని తయారు చేయరాదు. తయారు చేసుకునే హక్కును కూడా విడిచిపెట్టాలి.

ఇంతేకాదు. అణ్వస్త్ర రహిత రాజ్యాలు శాంతి ప్రయోజనాల నిమిత్తం అణుశక్తిని వినియోగించుకొనడంపై కూడా ఒప్పందంలో కొన్ని నిర్బంధాలున్నాయి. వాటి అణుశక్తి పథకాలపై అంతర్జాతీయ పర్యవేక్షణ ఈ నిర్బంధాలలో ముఖ్యమైనది. కొత్తగా అణుశక్తి రంగంలోనికి అడుగు పెట్టే దేశాలకైతే దీని వల్ల అంతగా బాధ కలగకపోవచ్చు. కాని, ఇండియావలె ఇప్పటికే కొన్ని అణు విద్యుచ్ఛక్తి పథకాలను అమలు చేస్తూ, శాంతియుత ప్రయోజనాలకు వాటిని వినియోగిస్తున్న దేశాలకు ఇది తప్పక అభ్యంతరకరమైన నిర్బంధం

ఇండియావంటి దేశాలను ఒప్పందానికి సుముఖంగా చేయడానికి మూడు అగ్ర రాజ్యాలు కొన్ని హామీలిచ్చిన మాట నిజమే. / అణ్వస్త్ర రహిత రాజ్యాలకు అణ్వాయుధాలతో దురాక్రమణ ప్రమాదం ఏర్పడినప్పుడు అగ్ర రాజ్యాలు భద్రతా సంఘం ద్వారా సహాయానికి రాగలవన్నది ఈ హామీల సారాంశం. కాని, ఈ విధమైన హామీ ఎందుకు కొరకాదన్నది ఐక్యరాజ్యసమితి గత చరిత్రవల్ల విదితమే. అణ్వస్త్రాలతో దాడి జరిగినప్పుడు భద్రతా సంఘం సమావేశమై దురాక్రమణ జరిగిందా లేదా, సహాయానికి వెళ్ళాలా లేదా అని వచ్చించేటంత వ్యవధి వుండదు. ఈలోగా జరగవలసిన హాని జరిగిపోతుంది.

అంతేకాక, ఈ ఒప్పందంవల్ల అణ్వస్త్ర సహిత రాజ్యాలు అగ్ర రాజ్యాల శాశ్వత రక్షణ క్రింద వుండిపోవలసి వస్తుంది. ఆత్మాభిమానం కల ఏ దేశానికైనా ఇది ఎంతమాత్రం అంగీకారం కాబోదు. అటువంటి రక్షణను అంగీకరించడంవల్ల ఆ దేశం తన స్వాతంత్ర్యంలో కొంత భాగాన్ని అగ్ర రాజ్యాలవద్ద మడుపు పెట్టినట్టే అవుతుంది. ఇందుచేతనే ఇండియా ఈ ఒప్పందానికి అంగీకరించలేకపోయింది.

ఒక వంక చైనా ఈ ఒప్పందంలో చేరకుండా తన అణ్వస్త్ర సంపదను పెంపొందించుకుంటుండగా, ఇండియా అణ్వస్త్ర నిర్మాణం హక్కును శాశ్వతంగా విసర్జించడం ఎన్నటికి జరగరాదు. అంతమాత్రాన అది అణ్వస్త్ర నిర్మాణం చేస్తుందనికాదు. కాని, ఆ హక్కును వదలుకొనడం మాత్రం హానికరం.

ముఖ్యమంత్రి ప్రకటన

ఇటీవల దేశంలో తరచుగా మత కల్లోలాలు జరుగుతున్నమాట వాస్తవమే. దేశ విభజన తరువాత ఇవి అప్పుడప్పుడు - అక్కడక్కడ - ప్రజ్వరిల్లుతున్న మాట నిజమే.

మొన్న హైదరాబాద్‌లో కూడా తగినంత కారణం లేకుండానే మత కలహాలు చెలరేగాయి. ఈ సందర్భంలో కొన్ని పత్రికలు మత విద్వేషాన్ని రెచ్చగొట్టే వార్తలు, వ్యాసాలు ప్రచురించినవని, అలాంటి మతతత్వ ప్రేరకమైన పత్రికలపై చర్యలు గైకొనడానికి బిల్లు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న ప్రకటించారు.

సాధారణంగా బాధ్యతాయుతమైన పత్రికలన్నీ మత సామరస్యం కోసమే కృషి చేస్తున్నాయి. మత కలహాల వార్తలు ప్రకటించేటప్పుడు అవి ఎంతో సంయమనాన్ని ప్రదర్శిస్తున్నాయి. దౌర్జన్యాలు జరిపిన మతవర్గాల పేర్లను ప్రచురించకుండా అవి జాగ్రత్త పడుతున్నాయి. ఈ విషయంలో మొత్తంపైన దేశంలోని పత్రికలు మత సామరస్య సాధనకే కృషి చేస్తున్నవనడం నిస్సందేహం.

అయితే, కొన్ని భాషా, మతవర్గాల పత్రికలు మత విద్వేష వ్యాప్తికి దోహదం చేస్తున్నవేమో తెలియదు. అలాంటి పత్రికలు వుంటే వాటిపై తప్పక చర్య గైకొనవలసిందే. సెక్యులర్ రాజ్యంలో మత విద్వేష వ్యాప్తికి అవకాశంలేదు.

పోతే, మతతత్వాన్ని అరికట్టే సాకుతో ప్రభుత్వం పత్రికలపై అధికార దుర్వినియోగం చేయకుండా చూడాలి.

సోషలిజం అంటే....

అవడి మహాసభ నాటినుంచి కాంగ్రెసు తన ధ్యేయం సోషలిజమేనని చెబుతున్నది. సోషలిస్టు సమాజస్థాపన తమ జన్మహక్కు అయినట్టు కాంగ్రెసువాదులు ప్రతి సభలోను మాట్లాడుతూ వుంటారు.

అయినా, ఒక కాంగ్రెసు ముఖ్యమంత్రి- శ్రీ బ్రహ్మానందరెడ్డి - తమకు సోషలిజం అంటే ఏమిటో ఇంతవరకు అంతుపట్ట లేదని ఈ మధ్య ధైర్యంగా చెప్పివేశారు. వారి ధైర్యాన్ని మెచ్చుకోవలసిందే.

సోషలిజం కాంగ్రెసు సిద్ధాంతాలలో ముఖ్యమైనదికదా? ఆ సిద్ధాంతాలను అమలు చేయడానికే తాము అహోరాత్రాలు కృషి చేస్తున్నట్టు మన కాంగ్రెసు ప్రభుత్వం చెప్పుకుంటున్నది కదా? అవేమిటో తెలియకుండానే, వాటిని అమలు చేసేస్తున్నారట. ఇది చాలా గొప్ప విషయమే.

పెనకటికి పి.సి.సి. అధ్యక్షులుగా వుండగా శ్రీ తిమ్మారెడ్డిగారు కూడా సోషలిజం అంటే తమకు తెలియదని ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రికే తెలియనప్పుడు పి. సి. సి. అధ్యక్షునికి మాత్రం ఏమి తెలుస్తుంది?

మన వేదాంతులు బ్రహ్మ పదార్థాన్ని నిర్వచించడానికి నీలులేదని, అది అవాఙ్మానసగోచరమని అనేవారు. మన దేశంలో సోషలిజం కూడా అవాఙ్మానసగోచరంగానే వున్నది. "నేతి, నేతి" అంటూ ఏది బ్రహ్మపదార్థంకాదో మన వేదాంతులు చెప్పేవారట. అలాగే ఏది సోషలిజమో నిర్వచించడం కంటె ఏది కాదో చెప్పడమే తేలిక కావచ్చు. అంటే ఇప్పుడు మన దేశంలో వున్నది సోషలిజం కాదని చెప్పవచ్చు.

అంతగా నిర్వచించాలని ఎవరైనా పట్టుపడితే, సోషలిజం అనేది వోట్ల సంపాదనకు పనికివచ్చే ఒక సాధనమని చెప్పవచ్చు.

విద్యార్థులు పరీక్షలు తప్పడానికి కారణాలు: విద్యా వ్యవస్థ మారవలసిన ఆవశ్యకత

విద్యావ్యాప్తి జరుగుతున్నప్పటికీ, విద్యా ప్రమాణాలు పడిపోతున్నవని ప్రతిచోట విద్యార్థులు విన వస్తున్నాయి. విద్యాప్రమాణాలు పడిపోవడమేకాదు- ఈ తక్కువ ప్రమాణాలను కూడా చాలా మంది విద్యార్థులు అందుకోవడంలేదు. స్కూల్సు, కాలేజీలు, యూనివర్శిటీలలో పెద్దఎత్తున విద్యార్థులు తప్పిపోవడాన్నిబట్టి ఈ విషయం స్పష్టమౌతున్నది. అమెరికాలో యూనివర్శిటీ స్థాయిలో తప్పిపోవడం చాలా తక్కువగా వుంటుంది. బ్రిటన్‌లో పరీక్షలలో తప్పిపోవడమనేది 14 శాతం వరకు వుంటుంది. కాని ఇండియాలో వట్టభద్రులు కావాలని కోరేవారిలో చాలామందికి ఏవో కారణంవల్ల డిగ్రీలు లభించవు. ఇందువల్ల, ఎంతో శ్రమ, ధనం, కాలం వ్యర్థమౌతున్నాయి.

ఈ పరిస్థితి పట్ల యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ తన ఆందోళనను వ్యక్తంచేసింది. ఉన్నత విద్యను అభ్యసించదగోరేవారిని ముందుగానే పడపోత పోయడం అవసరమని పేర్కొన్నది. కాని ఇండియాలో విద్యార్థులు ఇంత పెద్ద యెత్తున పరీక్షలలో ఎందుకు తప్పిపోతున్నారన్న ప్రశ్నకు ఇది సమాధానం కాదు. సాధారణంగా ఇందుకు వచ్చే సమాధానమేమంటే మన దేశంలో ఎక్కువమంది విద్యార్థులు సరిగా పాఠ్య పుస్తకాలు చదవడంలేదని.

అసలు కారణం ఇదే కాకపోయినా, ఇది మన శాస్త్రవేత్తలు అమెరికా, రష్యా శాస్త్రవేత్తలంత నిపుణులు కారు కాబట్టి విజ్ఞాన శాస్త్రానికి మన దోహదం చాలా తక్కువ అనడం వంటిది. స్కూలులో తప్పినంతమాత్రాన ఇకలాభం లేనట్టేనా? అలాగైతే స్కూలులో ఎందుకూ పనికిరాని విద్యార్థి అని పేరు పడుతున్న చర్చిల్ ఆ తరువాత "చర్చిల్" ఎలా అయ్యాడు? అలాగైతే ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా పేరు సంపాదించలేకపోయినా జాన్ ఎఫ్. కెనెడీ అమెరికా నాయకుడేకాక, ప్రపంచనాయకుడే ఎలా అయ్యాడు? స్కూలు నుంచి పారిపోయిన టాగోర్ విశ్వకవి ఎలా అయ్యాడు?

పరీక్షలలో తప్పడానికి రెండు రకాల కారణాలు వుండవచ్చు. ఈ కారణాలు కనిపించవచ్చు; కనిపించకపోవచ్చు. తన పాఠాలను బాగా చదవకపోయిన విద్యార్థిని పైక్లాసులో వేయడం ఇందుకు ఒక కారణం. మరొక కారణం-ఒక విద్యార్థి ఒక సబ్జక్టులో బాగా చదివినా, ఇతర సబ్జక్టులను అతడు నిర్లక్ష్యంచేస్తున్నాడు. పోతే, పరీక్షలముందు ఇబ్బు రావడమనేది మూడవకారణం. కొన్ని సందర్భాలలో కొందరు విద్యార్థులకు అకస్మాత్తుగా జ్ఞాపకశక్తి పనిచేయదు. చాలా సందర్భాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు నిర్బంధంగా పంపుతూ వుంటారు. అలాంటి వారు తప్పుతూవుంటారు.

ఆరవకారణం: పరీక్షల సమయంలో విద్యార్థికి అనుకోకుండా ఏదో నిస్సహాయ కలుగుతుంది.

అయిదు రకాలు

ఈ అరు కారణాలను అయిదు వర్గాలుగా విభజించవచ్చు. 1. విద్యార్థులే బాధ్యులైన కారణాలు.

2. తల్లిదండ్రులు బాధ్యులైన కారణాలు.
3. సాంఘిక కారణాలు.
4. జాతి బాధ్యత వహించవలసిన కారణాలు.
5. విద్యావ్యవస్థలోని కారణాలు.

విద్యార్థులు పరీక్షలు తప్పడానికి కారణంవారిలో చాలామందిలోని బాధ్యతారాహిత్యం ఒక కారణం.

డిగ్రీయే ముఖ్యమని, విద్య రెండవదని చాలా మంది విద్యార్థులు భావిస్తారు. ఏదో విధంగా డిగ్రీ

ప్రొఫెసర్
ఎన్. సి. మిశ్రా

సంపాదించడానికి, కాలేజి ఒక సాధనం మాత్రమే వీరికి కొందరు తల్లిదండ్రులు తమపిల్లలకు బాగా వయస్సువచ్చినా, వారిని స్కూలుకు పంపరు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు "డబుల్ ప్రమోషన్" కావాలని కోరుతారు. అందువల్ల ఉన్నత విద్యలోకి చెళ్లేసరికి వారికి సరైన పునాది వుండదు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల ఇంటిలో చదువుకొనడానికి తగిన వాతావరణాన్ని కల్పించరు. ఇంటిలో తగాయిదాలు, పిల్లలకు ఇతర పనులు అప్పగించడం ఇవన్నీ కారణాలు.

సమాజం బాధ్యత

విద్యార్థులు పరీక్షలలో తప్పిపోవడానికి ప్రధాన కారణం దారిద్ర్యం. ఉన్నత విద్యాభ్యాసంచేస్తున్న విద్యార్థులలో నూటికి 90 మంది పాఠ్యపుస్తకాలను కొనలేని దారిద్ర్యంలో వుంటారు. అలాగే చదువుకు కావలసిన దేహదార్ఢ్యాన్ని సంపాదించడానికి వారికి చాలినంత తిండి కూడా వుండదు. కొందరు చదువుతూనే తమ కుటుంబాన్ని పోషించవలసి వుంటుంది. అలాంటి విద్యార్థులు "పార్ట్ టైమ్" విద్యార్థుల కిందలెక్క. వారిలో చాలామంది తప్పిపోతే ఆశ్చర్యంలేదు. పోతే, సినిమాలు మొదలైన ప్రాపంచిక ఆకర్షణలకు విద్యార్థులు లోనుకావడం. మరొక కారణం.

దేశంలో ఏది జరిగినా, దాని ప్రభావం విద్యార్థులపై త్వరగా పడుతుంది. మత కల్లోలాలు జరిగినా రాజకీయ సంక్షోభాలు వచ్చినా, ఎన్నికలు జరిగినా, హర్తాళు జరిగినా జాతీయ విపత్తులు వచ్చినా వాటి ప్రభావం విద్యార్థులపై వెంటనే పడుతుంది. ఉదాహరణకు, చైనా, పాక్ దురాక్రమణల సమయంలో చాలామంది విద్యార్థుల చదువుకు భంగం వాటిల్లింది. ఇది అలా వుండగా, మన దేశంలోని పెక్కు రాజకీయ పక్షాలు విద్యార్థులను తమప్రయోజనాలకు వినియోగించుకుంటూ వుపయోగించుకుంటున్నాయి.

పరిపాలనా సంబంధమైన కారణాలు

పోతే, తరగతులలో వుండవలసిన సంఖ్యకు మించిన విద్యార్థులు వుంటున్నారని ఒక విమర్శ వస్తున్నది. అంతేగాక, ఆయా సబ్జక్టులలో బోధించడానికి అర్హులైన ఉపాధ్యాయులు లేరని మరొక విమర్శ. ఒకసారి ఒక కలకత్తా కాలేజికి వెళ్లాలంటే అధ్యాపకుల కొరత ఏర్పడింది. విద్యార్థులు కొంత ఆందోళన చేసినా అధికారులు నెదచేసిన పెట్టెనుకకి విద్యార్థులు సమ్మెకు దిగారు. అప్పుడు కొత్త అధ్యాపకులను తీసుకు రావడానికి ప్రయత్నం జరిగింది.

పోతే, ప్రాక్టికల్స్‌కు లేబరేటరీలో తగినంత సాధన సంపత్తి వుండదు. అలాగే పాఠ్యపుస్తకాలు కూడా స్కూల్స్ తెరచిన చాలారోజులవరకు లభించక పోవడం సర్వసామాన్యమైన విషయం.

చాలా సందర్భాలలో తెలివైన విద్యార్థికూడా అలవికాని విధంగా సుదీర్ఘమైన కోట్సులు వుంటాయి. ఇందువల్ల ఈ చిక్కునుంచి తప్పించుకొనడానికి విద్యార్థి తప్పుదారి తొక్కుతాడు.

కొందరు ఉపాధ్యాయులు తమ వృత్తిని గురించి శ్రద్ధ తీసుకోరు. దురదృష్టవశాత్తు అలాంటి ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. తాము పిల్లలకు చెప్పవలసిన పాఠాలను అధ్యాపకులు ముందుగా ఇంటిపద్ద "ప్రిపేర్" కావడం లేదన్నది మరొక విమర్శ.

జులై మాసం అడ్మిషన్లలో సరిపోతుంది. ఆగస్టు వానలలో సరిపోతుంది. అసలు విద్యాదోరన సెప్టెంబర్, అక్టోబరులలో జరుగుతుంది. కాని, ఇంతలో దసరా, దీపావళి సెలవులువస్తాయి.తర్వాత క్రిస్మస్. తరువాత జనవరి, ఫిబ్రవరి మాసాలలో శాస్త్ర చదువు సాగుతుంది. ఇందువల్ల, అసలు నిజంగా చదువుకొనే రోజులు సంవత్సరంలో నూరు నుంచి 125 వరకు మాత్రమే వుంటాయి. పోతే, ఉపాధ్యాయుల మధ్య రాజకీయాలు, ముఠాలు వుండడమనేది మరొక వాస్తవ విషయం. పెద్ద క్లాసులలో విద్యార్థులకు ఉత్తమ స్థానాలు రావడమనేది ప్రొఫెసర్ల దయాదాక్షిణ్యాలపై కొంతవరకు ఆధారపడి వుంటుంది.

ఇన్ని పరిస్థితులవల్ల తప్పే విద్యార్థులు పరీక్షలలో కాపీలు కొట్టడానికి ప్రయత్నిస్తారు. మరి కొందరు పరీక్షకుని చోటు తెలుసుకొని, అయన వద్దకు వెళ్లి మార్కులు వేయించుకొనడానికి ప్రయత్నిస్తారు.

లోపభూయిష్టమైన పరీక్షా విధానం

ఇప్పటి పరీక్షల పద్ధతిలోకూడా చాలా లోపంవుంది. విద్యార్థి భవిష్యత్తు అంతా ఒక్క పరీక్షపైనే ఆధారపడి వుంటుంది. అమెరికాలో విద్యార్థులు కేవలం తమ జ్ఞాపక శక్తిపై ఆధారపడి పరీక్షలు వ్రాసే పద్ధతిలేదు. అక్కడ విద్యార్థి తన కోర్సునంతా చదివాడా లేదా? అని చూస్తారు. అంతేకాక, విద్యార్థి తన కోర్సును చదువుతున్నాడా లేదా? అన్నది చూడానికి వారం వారం డైరీలు నిర్వహించడం వగైరా కార్యక్రమంవుంది. కాగా, మనదేశంలో పరీక్షలు తప్పడానికి బాధ్యత ఒక్క విద్యార్థులది మాత్రమేకాదు. అయితే, వారి బాధ్యత కూడా లేకపోలేదు. అందువల్ల, ఉపాధ్యాయునికాలం, విద్యార్థి క్రమ వృద్ధాకుండా వుండేటట్టుగా మన విద్యావ్యవస్థనే పూర్తిగా మార్చివేయాలి.

ఆంధ్ర శిల్పకళా పరిషత్తు సాగిస్తున్న కృషి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లలితకళా అకాడమిని ఏర్పాటు చేసిన తర్వాత దేశంలో ఎంతగానో శిల్పకళా కార్యక్రమాలకు ప్రోత్సాహం లభించింది. వాటికి తగిన విధానం చేకూరుతూ వున్నది. అంతవరకు కొనవూపిరితోవున్న దేశంలోని కళాసంస్థలు, తర్వాత కొత్తగా ప్రారంభమైన సంస్థలు అకాడమీ అండదండలతో పుంజుకొని కళాకారుల చేతులకు బాగా పని కల్పించాయి.

ఉన్నత లక్ష్యాలతో ఇరువది ఏండ్లనాడే ప్రారంభింపబడిన ఆంధ్ర శిల్పకళా పరిషత్తు కూడా అకాడమీకి అనుబంధ సంస్థ అయినప్పటికీ గొప్పగా శిల్పకళా ప్రదర్శనాదులు జరిపి శిల్పకారులను ప్రోత్సహిస్తున్నది.

1955 జూన్ మాసంలో ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ స్థాయిలో శిల్ప చిత్రకళా ప్రదర్శనం తెనాలిలో నిర్వహించింది. అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ఆ శిల్పకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ నూరు రూపాయలు విరాళం కూడా పోటీలో పాల్గొన్న కళాకారులకు ఇచ్చారు. పోటీలో దేశం నలుమూలల నుంచి 24 మంది సుప్రసిద్ధ శిల్పులు, కళాకారులు పాల్గొన్నారు. ప్రదర్శనలో కేవలం చిత్రాలే కాకుండా వెండి, బంగారు, కంచు, పంచలోహం, దారపు మొదలయిన ద్రవ్యాలతో చేయబడిన నానా విధ శిల్పాలు వుండి ఈ ప్రదర్శనం బాగా ప్రజల అదరాభిమానాలను చూరగొన్నది.

వార్షిక సభకు సుప్రసిద్ధ కళావేత్తలు, విమర్శకులు, రచయితలు అయిన శ్రీ సంజీవదేవ్ అధ్యక్షత వహించారు. శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్యశాస్త్రి కవి, కొండూరు వీరరాఘవాచార్యులు, అవుల గోపాలకృష్ణమూర్తి, చిత్తూరు నాగభూషణాచార్య ప్రభృతులు పాల్గొన్నారు. మొత్తంమీద పరిషత్తు పుట్టిన తర్వాత ఇంత పెద్దయెత్తున కార్యక్రమం జరిగి ప్రజల దృష్టిని ఆకర్షించడం పరిషత్తు చరిత్రలో విశేషాధ్యాయం.

తరువాత 1967 నవంబర్‌లో తెనాలిలోనే శ్రీ సంజీవదేవ్ వ్యక్తి చిత్రకళా ప్రదర్శనం

శ్రీ
పామర్తి
నాగభూషణశర్మ
(సహాయ కార్యదర్శి,
ఆంధ్ర శిల్పకళా పరిషత్తు)

పరిషత్తు వారి ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడ్డది. నాలుగు రోజులు ఏర్పాటైన ఈ చిత్రకళాప్రదర్శనంకూడా ప్రజలను ఎక్కువగానే ఆకర్షించింది. ప్రారంభోత్సవానికి గుంటూరు, పొన్నూరు, మున్నగు పరిసర ప్రాంతాలనుంచి విద్యాధికులు ఎందరోవచ్చి పాల్గొన్నారు. శ్రీ గోగినేని శ్రీమన్నారాయణ, ఐ. లక్ష్మీనాథరావు, సంజీవదేవ్, వీరరాఘవాచార్యులు ఈ సందర్భంలో కళను గురించి చేసిన ఉపన్యాసాలు జనుల హృదయాలలో కళాభిరుచిని గాఢంగా రెకెత్తించినవి. సంజీవదేవ్ ప్రకృతి దృశ్య చిత్రకారుడు. ప్రకృతి చిత్రాలు ఏలిదిపరకు ఆ ప్రదర్శనలో ప్రదర్శితాలైనవి.

ఈ విధంగా పరిషత్తు అకాడమీకి అనుబంధ సంస్థ అయినాక రెండు ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించి మూడవసారి విజయవాడలో శిల్ప కళా ప్రదర్శనానికి పూనుకొన్నది. ఈ ప్రదర్శనం జూన్ 15, 16 వ తేదీలలో ప్రకృతి మనోహరమైన విజయవాడ కృష్ణానది తీరం వద్ద (బరాజ్ వద్ద) వస్త్రోత్సవంగం పై కొలువు తీర్చిన శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థాన భవనాలలో ఏర్పాటవుతున్నది. ఈ మాట కూడా శ్రీ సంజీవదేవ్‌గారే అధ్యక్షులు. శ్రీయుతులు నార్ల, అమంచర్ల, నీలంరాజు, ఎర్రోజు, గణపతిస్థపతి ప్రభృతులు ఇందులో పాల్గొనబోతున్నారు.

చిరకాలం క్రమించి భారతీయ మహాశిల్ప గ్రంథాన్ని రచించిన శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్యకవికి పరిషత్తు యథాశక్తిగా ఈ సందర్భంలో సన్మానం చేయబోతున్నది. ప్రభుత్వస్థానశిల్పాచార్యులు, భద్రాద్రి దేవాలయానికి పన్నెలు చిన్నెలు చేకూర్చిన స్థపతి చక్రవర్తి అయిన శ్రీ గణపతి స్థపతిగారు ఈ శిల్పకళా ప్రదర్శనాన్ని ప్రారంభించడం ఎంతో ఔచిత్యంతో కూడిన విషయం.

గతచరిత్ర

ఆంధ్ర శిల్పకళా పరిషత్తు 1945 లో రాయలసీమలో ప్రారంభించబడింది. అనేక సమావేశాలు జరుపుకొన్నది. పరిషత్తు ప్రధాన లక్ష్యం శ్రేష్ఠమైన శిల్ప, సాహిత్య గ్రంథాలను ప్రకటించడం, సంకలన గ్రంథాలను వ్రాయడం, శిల్పులకు, శిల్పానికి వికాసం చేకూర్చడం. అంతే కాదు. శిల్ప సాహిత్యతత్వ మార్గాలలో వయసునించి మానవ జీవిత వికాసానికి అవసరమయ్యే అయా శాఖల గ్రంథాలను వెలువరించడం కూడా పరిషత్తు ప్రధానోద్దేశం. కనుకనే ఎందరు కవులనో ప్రోత్సహించి శిల్ప కావ్యాలను, శిల్పేతి వృత్తంగల నవలలను, శిల్పగేయ సాహిత్యాన్ని నిర్మింపజేయించింది. వీటిలో కీర్తిశేషులు శ్రీ కోలవెన్ను పరమేశ్వర విరచిత జగచ్చిల్పం, శ్రీ పులవర్తి శరధాచార్య కృత "కర్తృభూమి" "కల్హార మాలా" కావ్యాలు అగ్రగణ్యములు, చిరంజీవి గేయాలు సుప్రసిద్ధిని చూరగొన్నట్టివి. కళాధాన, కళింగశ్రీ, సముద్రశ్రీ అనే నవలలు ఆంధ్రుల మన్ననలనే కాక విశ్వవిద్యాలయాల వారి ఆదరాన్ని కూడా సంపాదించు కొన్నట్టివి. ఈ విధంగా సాహిత్యశాఖలో అపూర్వమైన కృషిని పరిషత్తు చేస్తున్నది. అందుకే ప్రతి వార్షికోత్సవాలలోను శిల్ప గోష్ఠులను, సాహిత్య గోష్ఠులను, తత్వ గోష్ఠులను నిర్వహిస్తున్నది.

పరిషదర్యక్షులు శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్యాకవి సంస్కృతంలోని సమస్కృష్ట శిల్ప గ్రంథాలను పరిశీలించి సంకలనాత్మకంగా భారతీయ మహాశిల్ప గ్రంథాన్ని ఈనాటికి పూర్తిచేయగలిగారు. దీని మూడు భాగాల మొదటి సంపుటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖవారు మూడు వేల రూపాయలిచ్చారు. ఆ ధనంతో ఇప్పుడీ మొదటి సంపుటి వెలువడింది. తక్కిన సంపుటాలకు కూడా ప్రభుత్వంవారు ధన సహాయం చేయనున్నారు. అచిరకాలంలో తక్కిన పద మూడుభాగాలభారతీయ మహాశిల్పం ఆంధ్రులకు హస్తగత మవుతుంది. మనకు తెలుగు సంకలనాత్మక మహాశిల్ప గ్రంథం లేని కొరత తీరుతుంది. ఈ విషయంలోను, తక్కిన పరిషత్తు లక్ష్యాలను సాధించడంలోను మాకు ప్రజల ఆదరాభిమానాలు అగ్రలంగా లభిస్తవని ఆకాంక్షిస్తున్నాము.

ఇంతవరకు పరిషత్తు ఎన్నెన్ని చందాలు అడగలేదు. సభ్యుల సభ్యత్వ రుసుములు, ఆయాచిత స్వల్ప విరాళాలు, అకాడమి వారిచ్చే గ్రాంటు ఇవే పరిషత్కార్య కలాపాలకు ఆధారాలు. తక్కినది కార్యకర్తలు చేతిది ఖర్చుపడుతుంది. శ్రీ వీరరాఘవాచార్యులు గారికి కార్యశూరత వున్నదిగాని, చందాలు అడిగితేవడానికి అయన ఒప్పుకోరు. ఈ వైరాగ్యాన్ని సవరించుకొంటే పరిషత్తు ఇతోధికాభ్యుదయాన్ని సాధించే అవకాశాలు అధికంగానే ఏర్పడుతవి.

కొత్త ఐ. జి. గా శ్రీ జయరాం

ఆగస్టు పదిహేను నుంచి

హైదరాబాద్, జూన్ 14—ఆగస్టు పదిహేను తరువాత నుండి కేంద్ర రహస్య సమాచార శాఖలో డిప్యూటీ డైరెక్టరుగా వున్న శ్రీ జయరాం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమింపబడతారు.

అయితే అయన ప్రత్యేక ఐ. జి. పి. గానో అదనపు ఐ. జి. పి. గానో జులై పదిహేను నుండి పని చేస్తారు. రాష్ట్ర పోలీసుశాఖ స్థితిగతులలో పరిచయం ఏర్పరచుకోవడానికి నెలరోజులు కృషి చేస్తారు.

శ్రీ జయరాం సమర్థులైన అధికారి. కేంద్ర ప్రభుత్వం డెప్యుటేషన్ మీద చాలా సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు.

శ్రీ జయరాం నియామకం జరిగిన అసంతరం, అక్టోబర్‌లో పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ రిటైర్‌మెంట్‌కు ముందుగా సెలవు తీసుకుంటారని తెలుస్తున్నది.

ఈలోపుగానే జూడీషియల్ కమిషనర్ వైనా, అనంతపురం రేంజ్‌లోని ప్రస్తుత డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ ప్రహ్లాదసింగ్‌వైన గల అవినీతి అరోపణలపై కేంద్ర రహస్య సమాచార శాఖ దరియాప్తు పూర్తి అయినట్టు రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ అభిప్రాయానికి ప్రభుత్వం వేచివున్నట్టు తెలుస్తున్నది.

పోలీసు రవాణా అధికారి శ్రీ విద్యాసాగర్‌పై దర్యాప్తు ఇంకా ప్రారంభదశలో వున్నట్టు చెప్పబడుతున్నది.

కొందరు ఇన్‌స్పెక్టర్స్ జనరల్ ట్రాన్సఫర్లు జరుగనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రణాళిక నిధులు

(1 వ పేజీ తరువాయి)

జ్ఞాలకు లభించగల ఆదాయాలను గురించి కూలంకషంగా తెలుసుకున్న తర్వాత చతుర్థ ప్రణాళిక ముసాయిదాను రూపొందించాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించుకున్నది.

ప్రస్తుత సంవత్సరపు ఆదాయ, వ్యయాలను, దానికి పూర్వం కొన్ని సంవత్సరాల ఆదాయ వ్యయాలను గురించి కూడా పూర్తి సమాచారాన్ని అందజేయాలని ప్లానింగ్ కమిషన్ అభ్యర్థించింది.

ప్లానింగ

ఏజంట్లు కావలెను

చపుక దరలకు, మన్నికకు, రంగుల హామీకి, అధునాతనమైన షేడ్సుకు ప్రసిద్ధి గాంచిన సుదేష్ టెక్స్టైల్ పార్టర్సు, పట్టిగంలకు కమీషను పద్ధతిపై ఏజంట్లు కావలయును. సమానాలకు అడగండి :

SUDESH TEXTILE MILLS
LUDHIANA

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు-సవరణ తేదీలు

విజయవాడ డివిజన్, తాడేపల్లి ట్రాన్స్ షిప్ షెడ్‌వద్ద సరుకుల ట్రాన్స్‌షిప్‌మెంటు, లోడింగ్, అన్‌లోడింగ్‌ల కాంట్రాక్టు :-

ఈ వార్తా పత్రికలో పై టెండరు నోటీసును ప్రకటించిన దరిమిలా సీలుచేసిన టెండర్లు స్వీకరించు తేదీ 8—7—68 మ. 12—00 గంటలవరకు తీసుకోవలసి అదేరోజు మ. 3—00 గంటలకు తెరచెదరు. టెండరు ఫారము, ఇతర వివరములు పెట్టె ఒకటికి రు. 10—00ల వంతున స్వయంగాలేక మనియార్డరు ద్వారా వెల్లించి 27—6—68 తేదీ మ. 3 గంటల వరకు ఫారములను డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) వారి కార్యాలయము, విజయవాడ నుంచి పొందవలెను. ధరావతు సొమ్ము చెల్లింపులు డివిజనల్ పే మాస్టరు, విజయవాడవారు తేదీ 8—7—68 మ. 12—00 గంటల వరకు స్వీకరించెదరు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
పి కిందరాదాద్.

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)
టెండరు నోటీసు

నాగార్జునకొండ శిఖరాన, క్రీస్తు లో క్యాంటీన్ నడుపడానికి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ / స్పెషల్ డివిజన్, విజయపురి (సౌత్) గుంటూరుజిల్లా, ఎ. పి., వారిచే 18వ తేదీ జులై 1968 సాయంత్రం నాలుగు గంటల వరకు స్వీకరింపబడగలవు. అదే రోజు సాయంత్రం నాలుగుంబావుకు టెండర్లు తెరవబడగలవు.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఈ క్రింద సంతకము చేసినవారి ఆఫీసు నుండి ప్రతి పెట్టెకు అయిదు రూపాయల 15 పైసలు చెల్లించి 13వ తేదీ జులై 1968 వరకు పొందవచ్చును. ఎర్నెస్టుసొమ్ము ధరావతుకింద 500 రూపాయలను పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎన్.ఎస్. డామ్ వారికి చెల్లింపగల బ్యాంకు డ్రాఫ్టును టెండరుతో జతచేయవలయును.

(సం) సి. సంజీవరావు, 7/6.
సూపరింటెండింగ్ ఇంజనీర్.
మెకానికల్ సర్కిల్, ఎన్. ఎస్. డాం.

వర్గీకృత ప్రకటనలు

EDUCATION

గుణదల ట్యుటోరియల్ స్కూలు (విజయవాడ పబ్లిక్ ఇంగ్లీషు స్కూల్సు) పీయుసి, మెట్రిక్ పీసియుడు, జూనియరు, సర్ జూనియరు క్లాసులు కలవు. అడ్మిషన్లు జరుగుచున్నవి.

దరఖాస్తులు

వి. యస్. అర్. కళాశాల, తెనాలి
కళాశాల జూన్ 17 వ తేదీ 1968 నాడు తెరువబడును.

ప్రీ యూనివర్శిటీ, డిగ్రీ కోర్సులకు దరఖాస్తులను స్వీకరించుటకు వచనగా జూన్ 22, జూన్ 26 చివర తేదీలు.

ప్రవేశ దరఖాస్తులు నియమితమైన పారములపైనే చేయవలయును. దరఖాస్తు పారములు, కోర్సులు, ఫీజులు వగైరాలకు సంబంధించిన వివరములతో సహా రెండు రూపాయలు చెల్లించినగాని, 2-50 మనియార్డరు ద్వారా పంపినగాని ఆఫీసు నుండి పొందవచ్చును.

కావలెను

వి. బి. యం. యు. వి. హైకూళ్లు, ఫీజుపట్టునందు వి. బి. ఐ. గా పనిచేయుటకు ఈ క్రింది విద్యార్హతలగల అభ్యర్థులనుండి అర్జీలు కోరబడుతున్నవి. అర్జీయొక్క నకలును శ్రీ డి. ఇ. ఓ. పిశాఖపట్నంగార్కి పంపుతూ, కరస్పాండెంటునకు 30-6-68 నాటికి చేరవలయును. ప్రభుత్వము వారిచ్చు స్కేలు ప్రకారము జీతము ఉండును. సర్టిఫికెట్లయొక్క కాపీలను అర్జీలకు జతపర్చవలయును.

విద్యార్హతలు : 8 వ తరగతి లేక మూడవ ఫారమునందు కృతార్థులై కార్పెంటరీ మరియు వీవింగ్ కోర్సులయందు ఉత్తీర్ణులై యుండవలయును.

ప్రకటన

అనకాపల్లి మునిసిపాలిటీ
మ్యునిసిపల్ ఆఫీసు ఆవరణలో, గ్రంథ కోర్టు దిశగా షాపు రూములు కట్టుటకు అంచనా ప్రకారం రు. 68,800లు ప్రభుత్వం నుండి అప్పు మంజూరుకొరకు నెం. 144టి తే 5—6—68 గల తీర్మానంపై శ్రీ కొవ్వెలి వారు తీర్మానించిరి. కావున సరకు కొన్నిలు తీర్మానం ప్రకారం అప్పు దరఖాస్తు పంపుకొనుటకు ఏమైనా అక్షేపణలు వున్నచో శ్రీ శ్రేష్ఠటరీ వారికి తే 25-6-68ది లోగా అందునట్లు పంపకోరుచున్నాము.
10—6—68. సెక్రటరీ.

"సైగాన్ పైదాడులు శాంతి చర్చలకు అవరోధమని వాదించడం హాస్యాస్పదం"
—అమెరికా నిరసనపై హానోయ్ విమర్శ

హానోయ్, జూన్ 14—

పారిస్‌లో జరుగుతున్న వియత్నాం శాంతి చర్చలకు సైగాన్‌పై గెరిల్లాల దాడులు అవరోధంగా వున్నవన్న అమెరికా వాదన కంటె "హాస్యాస్పదమైనది, లజ్జారహితమైనది" మరొకటి వుండదని ఉత్తర వియత్నాం వార్తాపత్రిక నిన్న విమర్శించింది.

పారిస్‌లో నిన్న జరిగిన చర్చలలో ఉత్తర వియత్నాంకు అమెరికా ప్రతినిధి హారిమన్ తెలిపిన నిరసనపై వ్యాఖ్యానిస్తూ ఆ పత్రిక ఇలా పేర్కొన్నది :

"వియత్నాం ప్రజలను మాకుమ్మడిగా హత్య చేయడానికి, గ్రామాలను ధ్వంసం చేయడానికి అమెరికా దురాక్రమణ దాడులకు హక్కువుంటే, అమెరికన్‌లపై అదే విధమైన దాడి చేయడానికి వియత్నాం ప్రజలకు హక్కులేదా ?"

"అమెరికా దురాక్రమణ దాడులు తమ యుద్ధాన్ని మొత్తం వియత్నాంకు విస్తరింపజేయగా, విదుత్నాం ప్రజలు తమ దాడులను కొద్ది ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయాలా ?"

విదుత్కాండ్రింగ్ కతమ్ని రకాలు పీరోచితమైన పోరాటం జరుపుతున్నవని ఆ పత్రిక ప్రశంసిస్తూ, దాడులను మరింత తీవ్రతరం చేయవలసిందిగా ఆ పత్రిక విజ్ఞప్తి చేసింది.

సైగాన్‌పై దాడులను ప్రతీకార చర్యగా హానోయ్‌పై తిరిగి విమానదాడులను ప్రారంభించాలన్న అమెరికన్ పత్రిక సంపాదకీయాన్ని హానోయ్ పత్రిక విమర్శించింది.

వియత్కాంగ్ గెరిల్లాలు సమర్థంగా దాడి జరుపుతున్నారని, దాన్ని అమెరికన్‌లు నిరోధించలేకపోతున్నారనడానికి అమెరికన్ విరమన విదర్శనమని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

విమోచనసంఘటనతో సైగాన్ సంప్రతింపులు
దక్షిణ వియత్నాం మంత్రి ప్రకటన

సైగాన్, జూన్ 14— జాతీయ విమోచన సంఘటనతో ముఖాముఖి సంప్రతింపులు జరపాలని తాము సూచించినట్లు వచ్చిన వార్తలను ప్రవీకరిస్తూ దక్షిణ వియత్నాం మంత్రి నిన్న ప్రకాని ట్రాన్ వాన్ హువాంగ్‌కు టేబుల్ పంపినట్లు ప్రభుత్వ వర్గాలవారు చెప్పారు.

విమోచన సంఘటన వియత్కాంగ్ గెరిల్లాల రాజకీయ పక్షం.

దక్షిణ వియత్నాం మంత్రి డాక్టర్ ఫామ్ క్వాంగ్‌దాన్ ఈ మాసారంభంలో కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫర్డువద్ద ప్రసంగిస్తూ ఈ సూచన చేసినట్లు వార్తలు వచ్చినవి.

ఇది సైగాన్‌లో అగ్రహావేశాలకు దారితీసింది. దీనిపై ఆ మంత్రి పూర్తి సంజాయిషీ ఇవ్వాలని నేషనల్ అసెంబ్లీ కోరింది.

ఈ వార్తలపై సంజాయిషీ చెప్పకోనవసరికి స్వదేశం తిరిగి రావలసిందిగా నేషనల్ అసెంబ్లీ ఆయనను ఆదేశించింది.

తాను వ్యక్తిగతంగా ఆ సూచన చేసాను కాని, మంత్రిగా కాదని డాక్టర్ దాన్ చెప్పినట్లు ప్రభుత్వ వర్గాల వారు తెలియజేశారు. తాను ఈ నెలాఖరున స్వదేశం తిరిగి రాగలనని ఆయన చెప్పారు.

జాతీయ విమోచన సంఘటనతో ముఖాముఖి సంప్రతింపులకు తాము వ్యతిరేకులమని ప్రెసిడెంట్ గుయెన్ వాన్‌తియూ, వైస్-ప్రెసిడెంట్ గుయెన్ కావోలు బహిరంగంగా ప్రకటించారు.

ఆయుధాగారాలపై గెరిల్లాల దాడులు

సైగాన్, జూన్ 14— సైగాన్‌కు అనుకొని వున్న దక్షిణ వియత్నాం ఆయుధాగారాలపై వియత్కాంగ్ గెరిల్లాలు నిన్న తాండులు వేశారు.

ఈ సంఘర్షణలో జరిగిన ప్రేలుళ్లు మూడుగంటలపాటు రాజధానిని కదిలించివేసినవి.

అమెరికా కార్యాలయం భవనం లోపలి రమ్యూనిస్టులు బాంబులు విసిరగా జరిగిన ప్రేలుళ్లలో ఇద్దరు అమెరికన్‌లు, ఒక వియత్నాం ఉద్యోగితో సహా 17 మంది గాయపడినారు.

అమెరికాకు నష్టాలు

గతవారంలో జరిగిన పోరాటంలో 980 మంది అమెరికన్ సైనికులు మరణించినట్లు అమెరికన్ అధికారులు ప్రకటించారు.

అంతకుముందు వారంతో పోల్చితే గత వారంలో నష్టాలు తక్కువని, అదేవిధంగా వియత్కాంగ్, ఉత్తర వియత్నాంల సైనిక వ్యయాల సంఖ్యకూడా 3297 నుంచి 2164 కు తగ్గినదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంకారాలో విద్యార్థుల ఆందోళన

అంకారా, జూన్ 14 — టర్కిష్ విద్యార్థులు ఆందోళన చిన్న సైన్యం విద్యార్థులకు కూడా వ్యాపించింది. అంకారాలోని 35 వేలమంది విద్యార్థులలో 14 వేల మంది తమ వార్షిక పరీక్షలను బహిష్కరించాలని ఈవరకే నిర్ణయించారు.

టర్కీలోని ఎనిమిది యూనివర్శిటీలలో నాల్గు—అంకారా, ఇస్తాంబుల్, ఇజ్మీర్, ఎర్జరమ్—యూనివర్శిటీలకు ఈ ఆందోళన వ్యాపించింది. ఆందోళనకు ఇప్పటివరకు రాజకీయ రంగులేదు.

ప్రధాని ఇందిరతో మలేసియా కార్మిక మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 14—మలేసియా కార్మిక మంత్రి శ్రీ వి. మాణిక్యవసగమ్ నిన్న ఉత్కృష్ట తమను కలుసుకొని చర్చలు జరిపినప్పుడు లేబర్ ఆఫీసర్లకు శిక్షణ నివ్వడంలో మలేసియాకు ఇండియా తోడ్పడగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ ఎస్. పి. తామర్ వాగ్దానం చేశారు.

ఇండియాలో రెండురోజుల అధికార పర్యటన నిమిత్తం నిన్న న్యూఢిల్లీ వచ్చిన శ్రీ మాణిక్యవసగమ్ మలేసియాకు సహాయ సహకారాలను అందజేస్తున్నందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు.

లేబర్ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ నివ్వడంలో తోడ్పడవలసిందిగా భారత ప్రభుత్వాన్ని తాము త్వరలో కోరనున్నట్టు ఆయన తెలియజేశారు.

మలేసియా కార్మిక మంత్రికి విమానాశ్రయంలో శ్రీ తామర్ స్వాగతం చెప్పారు.

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభ
త్వరలో అడిస్‌అబాబాలో సన్నాహక సంఘం సమావేశం

కయిరో, జూన్ 14—అలీన రాజ్యాల శిఖరాగ్రసభ సన్నాహాలకు 40 దేశాలు ఈ నెలాఖరులో గాని, జులైలోగాని అడిస్‌అబాబాలో సమావేశం కాగలవని దౌత్యవర్గాల వారు నిన్న ఇక్కడ చెప్పారు.

అడిస్ అబాబా సమావేశానికి హాజరుకావడానికి పెక్కు దేశాలు తమ సంసిద్ధతను వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

అలీనదేశాల శిఖరాగ్ర సభకు ఫ్రాన్సు, పాకిస్తాన్ వంటి తటస్థ దేశాలను కూడా ఆహ్వానించవచ్చు.

అలీనరాజ్యాల శిఖరాగ్ర సభ జరగాలని ఈ సంవత్సరారంభంలో ప్రెసిడెంట్ టిటో సూచించారు.

అమెరికా కొత్త వార్తా ఉపగ్రహాలు

కేప్‌కెనెడీ, జూన్ 14— అమెరికా నిన్న ఒకేసారిగా ఎనిమిది సైనిక వార్తా ఉపగ్రహాలను రోదసిలోకి విజయవంతంగా ప్రయోగించింది.

ఈ ఉపగ్రహాలు వాషింగ్టన్‌లోని అమెరికా సైనిక ప్రధానాధికారులకు, దక్షిణ వియత్నాంలోని యుద్ధ రంగాలలో పని చేస్తున్న సైనికాధికారులకుమధ్య రహస్య సమాచారాన్ని అందజేయడానికి తోడ్పడగలవు.

ఈ ఆధునిక వార్తా సౌకర్యాలను బ్రిటన్ కూడా తనఅవసరాలకువినియోగించుకొనవచ్చు

అలీనరాజ్యాల ద్వితీయ శిఖరాగ్ర సమావేశం
1969 లో జరపవలసిన ఆవశ్యకత కలదని ప్రెసిడెంట్ టిటో, జాకిర్‌హుస్సేన్‌ల భావన
అంతర్జాతీయ సమస్యలపై ఉభయుల చర్చలు

బ్రియూని, జూన్ 14—

అంతర్జాతీయ పరిస్థితి ఆందోళనకరంగా పున్నదృష్ట్యా 1969 లో అలీన రాజ్యాల ద్వితీయ శిఖరాగ్ర సభ జరపడానికి తీవ్రమైన కృషి చేయవలసిన ఆవశ్యకత కలదని తాను, భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ అభిప్రాయపడినట్టు ప్రెసిడెంట్ టిటో నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌తో రెండు గంటలపాటు చర్చలు జరిపిన తర్వాత టిటో పత్రికలవారితో మాట్లాడుతూ, తాము అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించామని అన్నారు.

ఇక్కడకు సమీపంలోని బాంగాడీవిలో టిటో ప్రాజెక్టులలో చర్చలు జరిపిన అనంతరం ఉభయ దేశాల అధినేతలు పత్రికల వారితో మాట్లాడారు.

ప్రస్తుత్న యుద్ధ వాతావరణంలో ఉద్భవించిన అలీన విధానం, అమెరికా, రష్యాల మధ్య ఇటీవల మైత్రి భావం పెరగడం దృష్ట్యా దాని అవసరం తీరిపోయినది కదా ? అని ఒక భారతీయ విలేకరి ప్రశ్నించగా వియత్నాం, పశ్చిమ ఆసియాలలో యుద్ధం జరుగుతున్నదని, పరిణామంలోనైనా, ఎక్కడైనా తిరిగి పోరాటం ప్రజ్వరిల్లే సూచనలు కలవని, అందువల్ల అలీన శక్తులను సంఘటిత పరచడం అవసరమని టిటో సమాధానం చెప్పారు.

జాకిర్ హుస్సేన్ ప్రకటన

ప్రెసిడెంట్ టిటోతో చర్చలు తనకు గొప్ప అనుభవమని, ప్రపంచ పరిస్థితిపై అయన అవగాహన అమూల్యమైనదని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ అన్నారు.

టిటో, నెహ్రూల మైత్రితో ప్రారంభమైన ఇండో - యుగోస్లావ్ సంబంధాలు నిరంతరంగా అభివృద్ధి చెందుతున్నవని భారత రాష్ట్రపతి అన్నారు.

భారతీయ పౌరుడుగా తనకు ఉభయ దేశాల మైత్రిని గురించి తెలిసినప్పటికి, యుగోస్లావియాలో చిన్న, పెద్ద భారతస్థానం లేకుండా ప్రతిపాదుడు ఇండియా పట్ల అత్యంత స్నేహంతో వుండడం తనకు సంతోషంగా వున్నదని అయన అన్నారు.

రాజ్యాధినేతలు మిత్రదేశాలను తరచు సందర్శించడం ప్రపంచ పరిణామాల గురించి సవివరగాహనకు తోడ్పడగలదని టిటో ఉద్ఘాటించారు.

"రెండు దేశాల ఆర్థికాభివృద్ధిని గురించి పరస్పరం తెలియజేసుకున్నాము. మా ఆర్థిక సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకొన్నదీ వివరించుకొన్నాము. ఇండియా తన సమస్యలను పరిష్కరించుకొనడానికి ఎట్టి చర్యలు గైకొంటున్నదో భారత రాష్ట్రపతి వివరించారు" అని ప్రెసిడెంట్ టిటో చెప్పారు.

అంతర్జాతీయ సమస్యలపై రెండు దేశాలకు ఒకే విధమైన అభిప్రాయాలు కలవని ఆయన అన్నారు.

రాష్ట్రపతి కుమార్తె

బ్రియూని, జూన్ 14 — భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ కుమార్తె శ్రీమతి సయీదాఖాన్, మనుమరాలు కుమారి విలోదర్ ఖుర్షీదాలో నిన్న గుర్రపు బగ్గీలో బ్రియూనికివి ప్రకృతి సౌందర్యాన్ని తిలకించారు.

యుగోస్లావియా విమోచనను, అభివృద్ధికి చేసిన పోరాటాన్ని ఈ దీవిని ప్రెసిడెంట్ టిటోకు బహూకరించారు. ఈ దీవి సువిశాలమైన రోడ్లు, ఈతకొలను, బీచ్, ఆధునిక హోటళ్ళతో విరాజిల్లుతుంది.

ఈ దీవిని యుగోస్లావ్ పౌరుడు ఎవరైనా సందర్శించవచ్చునుకాని, విదేశీయులు మాత్రం ఆహ్వానితులు మాత్రమే ఈ దీవికి రావచ్చు.

భారత రాష్ట్రపతి రష్యా పర్యటన

బ్రియూని, జూన్ 14— ప్రస్తుతం ఇక్కడ భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ హోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ పద్గోర్నీ ఆహ్వానంపై జూలై 8 నుంచి కొద్ది రోజులపాటు రష్యాలో పర్యటించగలరని అధికార రీత్యా తెలియవచ్చింది.

జాకిర్ హుస్సేన్ రష్యాలో ఎన్ని రోజులు గడిపేదీ, ఆయన కార్యక్రమాన్ని ఖరారు చేయలేదు. త్వరలో ప్రకటిస్తారు.

స్వతంత్ర పార్టీతో భారతీయ క్రాంతిదళ్ విలీనీకరణ సమస్య
త్వరలో రాజాజీతో శ్రీ చరణ్‌సింగ్ చర్చలు

లక్నో, జూన్ 14— ఉత్తరప్రదేశ్ భారతీయ క్రాంతి దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ వచ్చే వారాంతంలో మద్రాసులో స్వతంత్ర పార్టీ సంస్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారిని కలుసుకొన్నప్పుడు రెండు పార్టీల విలీనీకరణ అవకాశాల గురించి చర్చించవచ్చునని చిన్న ఇక్కడ తెలియవచ్చింది.

రాజకీయ పక్షంలో ఒకే దృక్పథం, ఒకే శాస్త్రీయ విధానంగల వారిలో వీకీకరణ సాధనకు గల అవకాశాల గురించి పరిశీలించడానికి శ్రీ సింగుకు భారతీయ క్రాంతి దళ్ కార్యవర్గం అధికార మిచ్చింది. ఆయన ఇక్కడ రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ రామ ప్రకాష్ సింగ్‌తో ప్రాథమిక సంప్రతింపులు జరిపినట్టు తెలుస్తున్నది.

ఫ్రాన్సులో తిరిగి ప్రశాంత పరిస్థితి
మోటారు కార్మికులలో మాత్రం ఒక వర్గం ఇప్పటికీ సమ్మెచేస్తున్నట్టు అధికారుల వెల్లడి

పారిస్, జూన్ 14—

ఫ్రెంచి ప్రభుత్వం నిన్న అల్లర్లకు కారకులని చెప్పబడుతున్న మరి 43 మంది విదేశీయులను బహిష్కరించడంతో ఫ్రాన్సులో నిన్న ప్రశాంత పరిస్థితి నెలకొన్నది.

పారిస్‌లోని విద్యార్థుల కమిటీ తమ భవనాన్ని 48 గంటలలో ఖాళీ చేయింపగలమని ప్రకటించింది.

ప్రభుత్వం నిన్న ప్రకటించిన చర్యలతో పారిస్ లాటిన్ క్వార్టర్‌లో ప్రశాంతి ఏర్పడింది.

ఆ ప్రాంతంలో గుమిగూడిన గుంపును ఎట్టి సంపూర్ణ లేకుండా చెదరగొట్టారు.

దీలా రివదికో వద్ద జరగ వలసిన విద్యార్థుల సమావేశం కొన్నిబెంటిలాకు చెందిన హార్డి 22 ఉద్యమాన్ని నిషేధించడంతో ఆగిపోయింది.

ప్రభుత్వం అధ్యక్షాన వున్న రేడియో, టెలివిజన్ ప్రధాన కార్యాలయం చుట్టు జరుగుతున్న తీవ్రగింపుకు పోలీసులు ఎట్టి సంపుటవ లేకుండా చెదరగొట్టారు.

ఇప్పటికి సమ్మెచేస్తున్న జర్నలిస్టులు, తదితర సిబ్బందికి మద్దతుగా వారు ప్రతిరోజు తీవ్రగింపు జరుపుతున్నారు.

మెటలర్జికల్, రసాయనిక పరిశ్రమలలో కూడా పరిస్థితి మెరుగుపడుతున్నది. ఆటో మొబైల్ పరిశ్రమలో పెక్కుమంది యూనియన్ కార్యకర్తలు చర్చల పరిణామాలకోసం వేచిచూస్తున్నారు.

మోటారు కార్మికుల సమ్మె కొనసాగింపు

దాదాపు అయిదు లక్షల మంది మోటారు కార్మికులలో ఒక వర్గంవారు మాత్రం ఇంకా సమ్మె కొనసాగిస్తూనే వున్నారు.

రెనాల్టు, పాగెట్ కర్మాగారాల విషయంలో జరుగుతున్న సంప్రతింపులు ఫలించగలవన్న ఆశాభావం అందరిలోను కానవస్తున్నది.

మేనేజిమెంటుకు, సమ్మె చేస్తున్న స్ట్రైకర్లకు హోస్టెస్సులకుమధ్య ఒప్పందం కుదిరినట్టు ఎయిర్ ఫ్రాన్సు ప్రకటించింది. నిన్న సాయంత్రంనుంచి విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమైనవి.

పోలీసు బందోబస్తు

పారిస్‌లోను, తదితర పెద్ద నగరాలలోను నిన్న కూడా పోలీసు బందోబస్తు చేశారు.

12 మంది జర్మన్‌లతోసహా 50 మందిని ఫ్రాన్సునుంచి బహిష్కరించినట్టు అధికారులు చెప్పారు.

శ్రీ నిజలింగప్ప ఇంఫాల్ రాక
విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఇంఫాల్, జూన్ 14—కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్ సుభగసింగులు నిన్న ఢిల్లీ నుంచి మీరాపంలో ఇక్కడకు వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కోయిరెంగ్ సింగ్, ఇతర కాంగ్రెసు నాయకులు వారికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

నేటి మధ్యాహ్నం ఇక్కడ మణిపూర్ పెరిఫెరియల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ఏర్పాటైన రాజకీయ సహోపన్యాసం శ్రీ నిజలింగప్ప ప్రారంభోపన్యాసం చేశారు.

డాక్టర్ రామ్‌సుభగసింగ్ రేపు బయలుదేరి ఇంఫాల్ వెడతారు. శ్రీ నిజలింగప్ప రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని సమీక్షించే నిమిత్తం మరొక రోజుపాటు ఇక్కడనే వుంటారు.

కయిరో, టెహరాన్‌ల దౌత్య సంబంధాలు పునరుద్ధరణ

కయిరో, జూన్ 14—గత 1960 నుంచి తెగిపోయిన దౌత్య సంబంధాల పునరుద్ధరణకు సమైక్య అరబ్ రిపబ్లిక్, ఇరాన్‌లు అంగీకరించినట్టు అధికార వార్తాపత్రిక అల్ అహ్రాం నేడు వెల్లడించింది.

దౌత్యసంబంధాల పునరుద్ధరణను ప్రకటిస్తూ త్వరలో కయిరోలోను, టెహరాన్ సంయుక్త ప్రకటన వెలువడగలదని ఆవార్తా పత్రిక తెలియచేసింది.

ఇటలీలో రాజ్యాంగ సంక్షోభం
ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని స్థితి

రోమ్, జూన్ 14—ఇటలీలో సంక్షోభం నేడు మరింత తీవ్రమైనది.

పార్లమెంట్‌లో తమకు బలపరచగలమని సోషలిస్టులు హామీనిస్తేనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని క్రిస్టియన్ డెమోక్రాట్లు స్పష్టంచేశారు.

ఈ పరిస్థితికి రాజకీయ అన్న విషయపై చేయాలో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతున్నది.

ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి యత్నిస్తున్న ప్రెసిడెంట్ గియుసెప్ సారగాట్‌కు మితవాద పక్షీయులు, వామపక్షీయులకూ తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఇటలీలో ప్రభుత్వం ఏమీ లేదా అన్న పరిస్థితి ఏర్పడింది.

సోషలిస్టులు బలపరచకపోయినా క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ కార్యవర్గ లాయర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని, అయితే ఈ ప్రభుత్వం ఎట్టి కార్యక్రమాన్ని చేపట్టడానికి అవకాశం వుండదని అనుకుంటున్నారు.

ఈ ప్రభుత్వం ఎక్కువకాలం అధికారంలో వుండకపోవచ్చని పెక్కు పత్రికలు ఊహాగానాలు చేస్తున్నవి.

ఈ పరిస్థితులలో కొత్తగా ఎన్నికలు జరపడం మినహా సారగాట్‌కు ప్రత్యామ్నాయ మార్గంలేదని ఆ పత్రికలు భావిస్తున్నవి.

ఇది "ప్రాస్పెక్టస్" కాదు. ప్రతిపాదితమైన అంశంపై ప్రకటన మాత్రమే. దరఖాస్తు చేయవలసినవారు ప్రాస్పెక్టస్ కాపీలను, దరఖాస్తు ఫారములను కంపెనీ కార్యాలయాలనుండి గాని లేక కంపెనీ బ్యాంకర్లను ఈ అంశముపై బ్రోకర్లు మరియు అండర్‌రైటర్లనుండిగాని పొందవచ్చును.

"సబ్‌స్క్రిప్షన్ లిస్టు" 1968 జూన్ 24 న బ్యాంకు ప్రారంభ సమయమున తెరువబడి 1968 జూన్ 28 న బ్యాంకు పనిచేసే సమయంలో మూసివేయబడుతుండెగాని 1968 జూన్ 28 వ తేదీనాడు బ్యాంకు మూసివేయబడే సమయానికి ముందుగా మాత్రం కాదు.

మొపెడ్స్ ఇండియా లిమిటెడ్
(1956 కంపెనీల చట్టము క్రింద 1962 మే 30 వ తేదీనాడు ఇన్‌కార్పొరేట్ చేయబడింది)

రిజిస్టర్డు కార్యాలయం : తిరుపతి-రేణిగుంట రోడ్డుపై మూడవ మైలు నాల్గవ పర్లాంగువద్ద, పోస్టు బాక్స్ నెంబర్ 11, దామినేడు గ్రామం, తిరుపతి అంధ్రప్రదేశ్.

ప్రస్తుతం నిర్వహింపబడుతున్న మరియు ప్రతిపాదింపబడిన కార్యకలాపములు :

కంపెనీ మొపెడ్స్ (50 cc. అటో సైకిళ్ళు) మరియు మొపెడ్స్ విభాగములను తయారుచేయుట, అమ్మకం వ్యాపార నిర్వహణ

కంపెనీ 1965 జులైలో ఉత్పత్తి ప్రారంభించింది. వింగిల్ షిప్ట్ పద్ధతిపై కంపెనీ లైసెన్స్ కెపాసిటీ సంవత్సరానికి 7500 మొపెడ్స్. మొపెడ్స్ విభాగాల పాత్రికేషనుకు కావలసిన శిక్షణార్థులు, ఉద్యోగులు, పరికరాలు. (ప్రస్తుతం దిగుమతి చేసుకోబడుతున్నవి.) మొపెడ్స్ పరికరాల తయారికి కావలసిన యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి కంపెనీ ప్రతిపాదిస్తున్నది.

ఫ్యాక్టరీ స్థోట :

కంపెనీ ప్రస్తుత కర్మాగారం దామినేడు గ్రామంలో తిరుపతి/రేణిగుంట రోడ్, తిరుపతి, చిత్తూరు జిల్లా, అంధ్రప్రదేశ్‌లో వున్నది.

సాంకేతిక సహకారాలు :

మొపెడ్స్ తయారీలో జగద్విఖ్యాతులైన, ప్రముఖులైన మెస్సర్స్ మొబిలెట్, పాన్‌టిన్ (Seine) ఫ్రాన్స్‌వారు ఈ కంపెనీకి సహకారులు. ఫ్రాన్స్‌లో వారి స్వంత ప్లాంట్‌లోపాటు స్పెయిన్, ఇటలీ, హాలెండ్, ఇరాన్, చిలీ, దక్షిణ వియత్నాం, ఇంగ్లండ్, గోల్డ్‌కోస్ట్ మొదలైన దేశాలలో లైసెన్సును పొందిన పార్టనీలు వున్నాయి.

షేర్ బాటా ధనం :

అనుమతింపబడినది.		రూ.
6,00,000	— ప్రతి ఒక్కటి 10 రూ. విలువగల ఈక్విటీ షేర్లు	60,00,000
1,50,000	— ప్రతి ఒక్కటి 10 రూ. విలువగల పరి శాతం క్యుములేటివ్ ఇరిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్స్	15,00,000
		75,00,000

ఇష్యూడ్ & సబ్‌స్క్రయిబెడ్ :

3,80,000	ప్రతి ఒక్కటి పది రూపాయల విలువగల ఈక్విటీ షేర్లు	38,00,000
20,000	నగదుకాక ఇతర విధములుగా పరిశీలించుటకు విదేశీయ సహకార సంస్థలతో కాంట్రాక్టు ప్రకారము పూర్తిగా పెయిడప్ చేయబడి కేటాయింపబడిన ప్రతి పది రూపాయల ఈక్విటీ షేరు	2,00,000
		35,00,000
పిఆర్రపరి ఇరువది తొమ్మిది 1968 వాటికి పెయిడప్		34,64,875

ఇప్పుడు పబ్లిక్ విక్రాళాలకు సమానంగా ఈయబడినవి :

50,000	— పది రూపాయల విలువగల ప్రతి ఈక్విటీ షేరు	5,00,000
50,000	— పది రూపాయలు విలువగల పది శాతం క్యుములేటివ్ ఇరిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	5,00,000
		10,00,000

అయిదు రూపాయల చేయింపుతోను, అయిదు రూపాయల దరఖాస్తులోను చెల్లింపదగినది.

క్యుములేటివ్ ఇరిడీమబుల్ ప్రిఫరెన్స్ ఈక్విటీషేర్స్ అంశము ఈ విధముగా అండర్‌రైటింగ్ చేయబడినవి :

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైద్రాబాద్	2,00,000
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, హైద్రాబాద్	3,00,000

ప్రస్తుతపు షేరహోల్డర్లుగాని లేక ప్రజలుగాని సబ్‌స్క్రయిబ్ చేయబడిన మేరకు ఈక్విటీషేర్ కాపిటల్‌కు తమంత తాముగా గాని లేక తమ సహచరులు, స్నేహితులద్వారా సబ్‌స్క్రయిబ్ చేయుటకు మేనేజింగ్ ఏజంట్లు ఏర్పాటుచేసి వున్నారు.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు :

1. శ్రీ వి. ఎస్

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలకు భద్రత

—17 వ తేదీన భద్రతాసంఘం చర్చ

న్యూయార్క్, జూన్ 14—

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాల భద్రతకు హామీనిచ్చే సమస్యను గురించి చర్చించడానికి భద్రతా సంఘం 17 వ తేదీన సమావేశమౌతున్నది.

అమెరికా, సోవియెట్‌యూనియన్, బ్రిటన్‌లు భద్రతా సంఘం శుక్రవారం సమావేశం కావాలని కోరినవి. అయితే ఇండియా, అల్జీరియాలు అందుకు అత్యంతరం తెలియజేయగా సమావేశం సోమవారంనాడు జరగనున్నది. భద్రతా సంఘం అధ్యక్షుడు గోల్డ్‌బర్గ్ అందరికీ చేత ఒప్పించాడు.

ఇది ఇలా వుండగా 18 రాజ్యాల నిరాయుధీకరణ సభలోని భారత ప్రతినిధివర్గం నాయకుడు జనివారుంచి నేటి రాత్రి ఇక్కడకు తిరిగి వస్తున్నాడు.

రోదసిని శాంతియుత ప్రయోజనాలను వినియోగించే విషయపు చర్చలకు భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విక్రమ సారాభాయి తాడా అదే విమానంలో ఇక్కడకు వచ్చాడు.

భద్రతా సంఘం అధ్యక్షుడు గోల్డ్‌బర్గ్ (అమెరికా) నిన్న ఉదయం సహచరులతో సంప్రతింపులు జరిపాడు.

శుక్రవారం నాడు సమావేశం జరపడం పట్ల ఆయన సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది.

బ్రిటన్, అమెరికాల అభ్యర్థనతో పాటు ఈ సమస్యపై సోవియెట్ యూనియన్ ఒక ముసాయిదా తీర్మానం ప్రతిపాదించనున్నది.

అణ్వస్త్ర రహితదేశంపై దుర్మార్గమైన జరిగిన దాడిలో సమితి ప్రణాళికకు అనుగుణంగా సత్వరచర్య నైకొనడానికి మాదకు రాజ్యాలు అంగీకరించే ప్రాతిపదికపై ఈ ఒప్పందం కుదిరింది.

జి. ఎం. కె. పార్టీలో విభేదాలు

తురుదృష్టకరమని తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుని వ్యాఖ్య

మద్రాసు, జూన్ 14 —

జి. ఎం. కె. పార్టీలో పుట్టిన కలతలు పెరిగి, పార్టీ విచ్ఛిన్నమైతే దురదృష్టకరం కాగలదని నేడు తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నాడు.

శ్రీ సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ బలమైన, సమర్థమైన రాజకీయ పక్షం రాష్ట్ర పరిపాలన కార్యక్రమం నిర్వహించడం పట్ల తాను అత్యంత శ్రద్ధాసక్తులు వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రపతి సీనియర్ మంత్రులు పదవి నుంచి తప్పుకొని, పార్టీ సేవలో నిమగ్నులు కావాలన్న ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రతిపాదనను ఆహార మంత్రి శ్రీ కె. ఎ. మదిఅళగన్ విమర్శించడంపై డి. ఎం. కె. పార్టీలో పొడమనున్న విభేదాల గురించి అభిప్రాయాన్ని కోరగా, ఆ విషయంపట్ల తన కెట్టి ఆసక్తి లేదని, వారి విభేదాలను తమ ప్రయోజనాలకు విని యోగించుకొనాలన్న ఉద్దేశం కూడా తమకు లేదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

శాంతి సాధనకు సమైక్య కృషి

సోవియెట్ యూనియన్‌కు ప్రెసిడెంటు జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జూన్ 14— తన మధ్య ఎంతటి తీవ్ర విభేదాలున్నప్పటికి ప్రపంచ శాంతి సాధనకు మార్గాలను అన్వేషించడంలో అమెరికాతో సహకరించవలసిందిగా ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న తరిగి సోవియెట్ యూనియన్‌కు విజ్ఞప్తిచేశారు.

పై బహామాస్‌లో సర్ ఉత్సవంలో ప్రసంగిస్తూ, మనుషులు ఇప్పటికైనా విభేదాలను పరిష్కరించుకోవడానికి కృషిచేయాలని ఆయన అన్నాడు.

అమెరికా, సోవియెట్ దౌత్య ఒప్పందానికి సంబంధించిన పత్రంపై సంతకం చేస్తూ జాన్సన్ పై విధంగా అన్నాడు.

ఆ ఉత్సవానికి హాజరైన సోవియెట్ రాయబారి దోబ్రినిన్ మాట్లాడుతూ, తమ రెండు దేశాలమధ్య సంబంధాలు మరింత మెరుగుపడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఎన్ని చిక్కులు, అవరోధాలు వచ్చినా ఈ ఒప్పందం జరగడంవల్ల అణు కృషి జరిగితే ఒప్పందాన్ని తమప్రభుత్వానికన్న మన్న విషయాన్ని స్పష్టంచేస్తున్నదని చెప్పారు.

ఈ ప్రసంగాలలో ఎవరు విషయాలు సమస్యను గురించి ప్రస్తావించలేదు కాని, అయితే వారు ప్రసంగించేటప్పుడు ఇద్దరి మనుష్యులలోను ఈ సమస్య పుట్టుక స్పష్టమైనది.

రెండు దేశాలు ఇంకా పరిష్కరించని పలు సమస్యలు చాలా కలవని, వాటిలో కొన్ని ప్రమాదకరమైనవని జాన్సన్ చెప్పాడు.

సమస్యలు పరిష్కరించు కొనాలన్న సంకల్పం వుంటే అర్థంచేసుకుని అభిగమించగలమన్న విశ్వాసం తనకు కలదని జాన్సన్ చెప్పాడు.

ప్రస్తుతం వున్న సమస్యల పరిష్కారానికి గమనిస్తూ కృషిచేయడం అవసరమని ప్రెసిడెంట్ జాన్సన్ పదేపదే నొక్కి చెప్పారు.

అత్యంత ప్రమాదమైన ప్రపంచ శాంతి సాధనకు రెండు దేశాలమధ్య విభేదాలను పరిష్కరించి కొనడం అవసరమని జాన్సన్ ఉద్ఘాటించారు.

బీహార్ కాంగ్రెసులో విభేదాలు

పరిష్కారానికి ప్రధాని కృషి

పాట్నా, జూన్ 18—ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సందర్భంలో తీర్చడిన వివాదాలను పరిష్కరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బీహార్ కాంగ్రెసు నాయకులను పట్నా 17 వ తేదీకి ఢిల్లీకి రావలసిందిగా ఆహ్వానించారు.

జేమ్స్ ఎర్ల్ రే ని అమెరికా తీసికొని వెళ్ళడానికి చర్యలు

లండన్, జూన్ 18— డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్యలో ప్రధాన ఆరోపణకు పాల్పడ్డాడు అమెరికాకు తీసికొని వెళ్ళడానికి ఆసక్తిగల దర్యాప్తు గైకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం నేడు అనుమతి నిచ్చింది.

హైదరాబాద్‌లో ఆంధ్ర కేసరి విగ్రహం పరిస్థితి

పునర్నిర్మాణానికిగాను బయట పడవేసిన తీరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14 — కొద్ది నెలల క్రితమే లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డిచే ఆవిష్కరించబడిన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నిలువెత్తు విగ్రహం శాసనసభా భవనాలకు ఎదురుగా పుష్పరచనారి బాగులోగం వద్దగల బయటలో గోనెసంచిలో చుట్టబడి పడివున్నది.

మున్సిపల్ అధికారులతో సంగతి సందర్భాలను విచారించగా, విగ్రహాన్ని తీసివేసి పనులగొట్టడం జరిగించని, రప్పించి బడిపైపు విగ్రహాన్ని తిరిగి పునర్నిర్మించడానికి నిశ్చయించబడిందని తెలిసింది.

ప్రస్తుతం విగ్రహం నిజాం కవ పైపుకు తిరిగి వున్నదని, అది శాసనసభ వైపుకు మార్చుట్టు వుంచాలన్నది తమ కోరిక అని మున్సిపల్ అధికారులు తెలియజేశారు.

రాక్ ఫాస్ఫేట్ నిధులు

డెహ్రాడూన్ ప్రాంతంలో పున్నట్టు ఖనిజాభివృద్ధి సంస్థ అధికారి వెల్లడి

ఇందోర్, జూన్ 14— మసూరి - డెహ్రాడూన్ ప్రాంతంలో ఇటీవల 60 మైళ్ళ పొడవున రాతి భాగం (రాక్ ఫాస్ఫేట్) నిరుబుట్టు కనుగొనబడింది. దేశ ఖనిజాభివృద్ధిలో ఇదొక ముఖ్యమైన విశేషమని జాతీయ ఖనిజాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ భగవాన్‌సింగ్ నేడు పత్రికలవారికి తెలియజేశారు.

ప్రస్తుతం దేశంలో ఫాస్ఫేట్ అవసరాలను ముఖ్యంగా ఎరువుల పరిశ్రమకు అవసరమైన ఫాస్ఫేటును మధ్యప్రాచ్య దేశాల నుంచి దిగుమతులవల్ల తీర్చుకొనడం జరుగుతున్నదని అయన వివరించారు. రాక్ ఫాస్ఫేట్ గనుల త్రవ్వకంపై ఇప్పుడు ఇండియా నిమగ్నమైయున్నదని ఆయన చెప్పాడు.

కార్పొరేషన్ ఇటీవల మసూరి సమీపంలోని లెండ్‌హార్‌పట్ట ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని, ఫాస్ఫేట్ నిధులను చెలికి తీయడానికి కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

నెల్లూరు జిల్లా గ్రామంలో ఒకని హత్య

పొలం నుంచి తిరిగి వస్తుండగా కొందరు వ్యక్తుల దాడి ఫలితం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామంలో శ్రీ పై. సుబ్బయ్య మరి నలుగురిపై నిన్న శ్రీ పి. వెంకుగోపాల రెడ్డి, మరి కొందరు దాడిచేసినట్టు అలా పిందుబడింది. ఈదాడిలో శ్రీ పై. సుబ్బయ్య మరణించాడని, మరి నలుగురికి గాయాలు తగిలాయని నే తీర్కుడుకు చేసిన అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

పై. సుబ్బయ్య,మరికొందరు తమపొలాల నుంచి తిరిగి వస్తుండగా, ఈ దాడి జరిగినట్టు తెలుస్తున్నది.

"షార్" వారపత్రిక సంపాదకునిపై న్యాయ విచారణ

ప్రజలలో విద్వేషాలను రెచ్చగొట్టినట్టు అభియోగం

హైదరాబాద్, జూన్ 14— 'తమీర్ మిలాత్' పత్రికను చెందిన "షార్" ఉర్దూ వారపత్రిక సంపాదకులు, ముద్రణ, ప్రచురణకర్త అయిన శ్రీ రహీం ఉద్దీన్‌పై ప్రజలలో విభేదాలను, ద్వేషాన్ని రెచ్చగొట్టిన అభియోగంపై న్యాయవిచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

శ్రీ రహీం ఉద్దీన్ ప్రస్తుతం ప్రివెంటివ్ నిర్బంధంలో వున్నాడు.

ప్రధాని ఇందిరతో జి. ఎల్. నందా భేటీ

శ్రీ భగవత్ దయాళ్ శర్మ సస్పెన్షన్ విషయమై చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 18—శ్రీ గుల్జారీలాల్ నందా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం నుంచి శ్రీ భగవత్ దయాళ్ శర్మను హరియానా ఎమ్.ఎల్.ఎ. అధ్యక్షుడు రామకిషన్‌గుప్తా సస్పెండ్ చేసిన విషయమై చర్చించారు.

సస్పెన్షన్ ఉత్తర్వుపట్ల ప్రధాని శ్రీమతి గాంధి ఆగ్రహం వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

హరియానా కాంగ్రెసులో వర్గపోరాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకొనడానికి శ్రీ గుప్తా "అనవసరంగా" ప్రయత్నించినట్టు అధికారవర్గాలలోని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

కొందరు, జూన్ 18—కోదాడు నందా యతిరాజమిత్ర గ్రామసభలు సంఘం జిల్లా సమావేశంపై ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నది.

అధ్యక్షులు శ్రీ ఎమ్. ఎ. జబ్బార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సౌభాగ్యమ్మ, కార్యదర్శి శ్రీ కె.వి. రంగారావు, కోశాధికారి శ్రీ ఎమ్. కృష్ణమూర్తి.

రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మొన్న బుడాపెస్ట్ వెళ్ళినప్పుడు ప్రసిద్ధ హంగరియన్ రచయిత శ్రీ నెమెత్ తాను వ్రాసిన "గాంధీజీ హత్య" అన్న గ్రంథాన్ని ఆయనకు బహూకరించినప్పటి చిత్రం

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనకు కృషి

దేశంలో జోనల్ స్థాయిలో నాలుగు సమావేశాల నిర్వహణకు కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 18—

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవన కృషికి గైకొనవలసిన చర్యలను గురించి చర్చించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతోను, ఇతర సీనియర్ నాయకులతోను మండల స్థాయిలో సమావేశాల నిర్వహణకు ఒక సమగ్ర కార్యక్రమాన్ని కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ సంఘం రూపొందించింది.

గత జనవరి నెలలో హైదరాబాద్ కాంగ్రెసు సమావేశం మరిగిన వెంటనే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఏర్పాటుచేసిన ఈ కమిటీ బొంబాయిలో ఈ నెల 28, 29 వ తేదీలలో సమావేశం కానున్నది.

బొంబాయి,మహారాష్ట్ర, గుజరాత్,గోవా, మధ్యప్రదేశ్ నుంచి ఎన్నికచేయబడిన కొందరు సీనియర్ కాంగ్రెసు నాయకులు, కమిటీ సభ్యులతోపాటు ఈ చర్చలలో పాల్గొంటారు.

ఈ సమావేశం మరిగిన తరువాత, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, మణిపూర్, త్రిపుర, బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను తమలోనే నిమిత్తం మరొక సమావేశం కలకత్తాలో జరుగుతుంది.

మూడవ సమావేశం బెంగుళూరులో జరుగుతుంది. దానిలో కేరళ, ఆంధ్ర, మైసూరు, తమిళనాడులకు చెందిన సీనియర్ కాంగ్రెసు నాయకులు పాల్గొంటారు.

ఆఖరి సమావేశం చండీఘర్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి జమ్మూ-కాశ్మీర్, పంజాబు, హరియానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన కాంగ్రెసు నాయకులు హాజరౌతారు.

వి. సి. పి. అధ్యక్షులు, కార్యదర్శులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసన సభ సభ్యులు, ఎ. ఐ. సి. సి. సభ్యులను ప్రశ్నావళులను పంపిన ఈ కమిటీ, వారి నుంచి సమాధానాల స్వీకరణకు గడువును ఈ నెల చివర తేదీ నుంచి 30 వ తేదీకి పొడిగించింది. ఈ కమిటీ నివేదిక అక్టోబర్‌లో జరిగే గోవా ఎ.ఐ.సి.సి. సమావేశం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ టి. మణియన్ కన్వీనర్‌గా వున్న ఈ కమిటీలో ఈ కింది సభ్యులున్నారు: శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, కమలాపతి త్రిపాఠి, టి. బి. దాదా, ఎస్. ఎమ్. మిశ్రా, కరణ్‌సింగ్ నిర్జా.

కేరళలో విద్యుచ్ఛక్తి కార్మికుల "విద్రోహ" చర్యలు

మంత్రి శ్రీ గోవిందన్ నాయర్ ఆరోపణ

తిరువనంతపురం, జూన్ 18—హర్కిన్సుపుల అధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎలక్ట్రిసిటీ బోర్డు ఎమ్.ఎమ్.ఆర్. సి.ఎల్.ఆర్ పనివారల సంఘంవారు "అచరణ సాధ్యం కాని కోర్కెలు"ను అమోదించాలని కోరుతూ, "విద్రోహ చర్యలకు" పాల్పడుతున్నారని కేరళ ఎలక్ట్రిసిటీ మంత్రి శ్రీ ఎమ్.పి. గోవిందన్ నేడు ఆరోపించారు.

ఇడిక్కి ప్రాజెక్టు ప్రాంతంలోని "కె. ఎస్. ఇ. బి. పైపును మూడు రోజులక్రితం పనివారు ఉడగొట్టివేశారని, పైపు పునర్నిర్మాణానికి తమ ప్రాంతానికి హెలికాప్టరును వెళ్ళిన ఎలక్ట్రిసిటీ బోర్డు నిర్బంధిని, యూనియన్ అభిప్రాయాలు నిరోధించారని మంత్రి శ్రీ గోవిందన్ నాయర్ నేడొక పత్రికా గోష్ఠిలో వివరించారు.

గత మూడు రోజులుగా ఆ ప్రాంతమంతా పూర్తిగా గాఢాంధకారంలో మునిగి వున్నదని, ఇడిక్కి ప్రాజెక్టు పరిధిలోనే వున్న కెథలోనిపామ్ ప్రాంతంలో పంపింగ్ కార్యక్రమం ఈ కారణంగా పూర్తిగా నిర్వర్తి చేయడం జరిగిందని శ్రీ నాయర్ తెలియజేశారు.

భారతీయ ప్రతినిధివర్గం రష్యా సందర్శన

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన

న్యూఢిల్లీ, జూన్ 18—లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నాయకత్వాన నేడు నలుగురు సభ్యులుగల పార్లమెంటు ప్రతినిధి బృందం రష్యాలో 15 రోజుల పాటు పర్యటనకు రేపు 19వ తేదీన ఇక్కడి నుంచి మాస్కోకు బయలుదేరుతుంది.

టాస్ వార్తా సంస్థకు యిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ ఇండియా, రష్యాల మధ్య పార్లమెంటరీ ప్రతినిధివర్గాల మార్పిడి ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింతగా బలపరచగలదని అన్నారు.

"మా సందర్శన ఇంతోటే మరిచిపోకుండా స్నేహ సంబంధాల అభివృద్ధికి ప్రపంచ శాంతి సుస్థిరతకు దోహదం చేయగలదు" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ ప్రతినిధివర్గంలో కాంగ్రెసు, రిపబ్లికన్ పార్టీ, ఎస్. ఎస్. పి. సభ్యులు సభ్యులున్నారు.

చక్కెర విధానం పునఃపరిశీలన

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18—చక్కెర విధానాన్ని పునఃపరిశీలించవలసిందిగా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు నేడు పత్రికలవారికి చెప్పారు.

చక్కెర సంబంధించిన కంట్రోలు ఎత్తివేసి కేంద్రం రద్దు చేయాలని తమ ప్రభుత్వం కంట్రోల్సు తిరిగి ప్రవేశపెట్టడం జరగాలని రాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్నదని ఆయన చెప్పారు.

చక్కెర కంట్రోల్ ఎత్తివేసి మార్కెట్ ధరను మళ్ళీ ఎంతో హెచ్చుగా కన్పించేటట్లు, పునఃస్థాపించ అవసరమైనదని అయన చెప్పారు.

శ్రీ మదన్ మోహన్ మంగళదాస్

బొంబాయి, జూన్ 14—పశ్చిమ బంగాళ్ళ రాష్ట్రానికి ఇండియన్ రాయబారి మిస్టర్ మదన్ మోహన్ అధ్యక్షుడుగా శ్రీ మదన్ మోహన్ మంగళదాస్ మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ఎన్నికైనారు.

శ్రీ రాధాకృష్ణయ్యా, శ్రీ కె. మదన్ మోహన్, శ్రీ ఎస్. ఎస్. పి. అనుసంధాన కర్తలు ఎన్నికైనారు.

తంతత్తా విమాన ప్రమాదం

బతికి బయటపడినవారి గాథలు

కలకత్తా, జూన్ 18—పాన్ అమెరికన్ విమానం కూలిపోయినప్పుడు ప్రయాణీకులలో హెచ్చుమంది నిద్రిస్తున్నారు. మరి కొందరికి నిద్రపట్టక అలాగే వుంది.

హాంకాంగ్‌కు చెందిన అంగ్లికన్ బిషప్ నిర్భర్ పత్రికలవారి కలుసుకున్నారు. విమానం మేఘావృతమైవున్న వాతావరణంలో కిందికి దిగుతోందని అన్నారు. అయితే ఎట్టి గాయాలూ లేకుండా తప్పించుకొగలిగారు. విమానం కూలినప్పుడు విపరీతంగా వర్షం పడుతున్నదని ఆయనన్నారు.

విమానం దగ్ధమవడం విమానాశ్రయానికి చేరుకున్నదని పైలట్ ప్రయాణీకులకు తెలియజేయడంతోనే తాను సీటు బెల్టును గట్టిగా బిగించానని, అయితే ఇంతలోనే పెద్ద కుదుపు వచ్చిందని, విమానం అగి పోయిందని అన్నాడు.

"విమానం లోపలికి పుంజుకు చేరుకుంటుంది. అయితే అది పొరపాటు. చెంపనే, విమానం రెక్కలలో మంటలు కన్పించాయి." అని అన్నాడు.

విమానం ప్రమాదంలో చిక్కుకొన్నదని గుర్తించడంతోనే ప్రయాణీకులు అత్యవసర పరిస్థితిలో తప్పించుకొనడానికి సిద్ధమైనారు. తలుపుల దగ్గరకు చేరారని, తాను అప్పటికే తెరచి వుంచిన తలుపుద్వారా బయటికి వెళ్ళడానికి ప్రయత్నించానని, అయితే దానికి కనీసంలో మంటలుంటంతో మరొకద్వారం ద్వారా బ్రతికి బయటపడ్డానని అయన అన్నారు.

పైలట్‌తోపాటు చెందిన డాక్టర్ (మిస్) ఫ్లోరెన్ కాన్ ఏ విధంగా ప్రమాదం నుంచి తప్పించుకున్నదీ వివరించారు. అయితే పాటు తోటలో మేఘావృతాలు వున్నప్పుడు మరొక డాక్టర్ అయిన బయటికి బ్రతికారు. కాన ఉజో బాంబుమయంలో బయటపడ్డానికి కొంత ఇబ్బంది కలిగిందని అన్నాడు.

దర్యాప్తుకు ఆదేశం

పాన్ అమెరికన్ విమానం ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం అధికారికత్యా దర్యాప్తు జరుపుతుంది.

చక్కెర విధానం పునఃపరిశీలన

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18—చక్కెర విధానాన్ని పునఃపరిశీలించవలసిందిగా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు నేడు పత్రికలవారికి చెప్పారు.

చక్కెర సంబంధించిన కంట్రోలు ఎత్తివేసి కేంద్రం రద్దు చేయాలని తమ ప్రభుత్వం కంట్రోల్సు తిరిగి ప్రవేశపెట్టడం జరగాలని రాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్నదని ఆయన చెప్పారు.

చక్కెర కంట్రోల్ ఎత్తివేసి మార్కెట్ ధరను మళ్ళీ ఎంతో హెచ్చుగా కన్పించేటట్లు, పునఃస్థాపించ అవసరమైనదని అయన చెప్పారు.

పంజాబ్‌లో కొందరు కాంగ్రెసువాదుల వైఖరి

ప్రధాని ఇందిరకు ముఖ్యమంత్రి గిల్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, జూన్ 18—కాంగ్రెసు పార్టీలోని ఒక వర్గంవారు తమ మధ్యనే ఉపసంహరించుకోగలమని బెదిరించడం ద్వారా తన ప్రభుత్వాన్ని బలహీనపరచ వారికి ప్రయత్నిస్తున్నట్టు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లచ్ఛమన్‌సింగ్ గిల్ నేడు ప్రధాని ఇందిరకు తెలుపుకొని అమెరికా వివరించినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు అభ్యర్థులలోని అనేక మంది సభ్యులు శ్రీ గిల్ రాజీనామా కొరకు రోజులలో కలుసుకొనవలసి వుంది.

అనేక 18వ తేదీన ఢిల్లీలో కలుసుకొని పదవిలేని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవీలింగప్ప శ్రీ గిల్‌ను కోరారు.

పారిస్‌లో రెండు బ్యాంకుల దోపిడీ

పారిస్, జూన్ 18—ఉత్తర పారిస్‌లో రోయిస్ - వై - మెర్ జిల్లాలో బ్యాంకు మేనేజరు కుటుంబం కిడ్నాపు చేయబడుతూ నేడు దోపిడీకావడ్డారు. ఈ సంఘటనలో 2,70,000 ఫ్రాంకులు దాదాపు అపహరించి పారిపోయారు.

క్షణం కిడ్నాపరం సభ్యులు కాబోతూ పట్టుకున్న బ్యాంకు అధ్యక్షుడు అక్కడికి వెళ్ళ కారు లాక్కున్నట్టుగా వచ్చింది. ఈ సంఘటనలో పారిస్ శివార్లలోని మరొక బ్యాంకులో కొద్దిమంది సాయుధులైన దోపిడీ దొంగలు అపహరించారు.

"కోయినా దామ్‌కు ఎట్టి ప్రమాదం లేదు"

బొంబాయి, జూన్ 18— కోయినా దామ్‌కు ఎట్టి ప్రమాదం లేదని మహారాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ విషయమై కోయినాదామ్ ప్రజలలోని ఒక వర్గం వారి మధ్యలో సంశయం ఏర్పడినందున ప్రభుత్వం ఈ విషయాన్ని విస్పష్టీకరించింది.

1967 డిసెంబర్ 11వ తేదీన కోయినా వద్దలో కోయినాదామ్‌కు కొన్ని లీకులు వచ్చాయి. "కొంత నష్టం కూడా జరిగింది. అయినప్పటికీ కోయినాదామ్ చాలా భద్రంగా వున్నదని, దాని వల్ల ప్రమాదం లేదని మహారాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

నాగ విద్రోహులపట్ల ప్రభుత్వం వైఖరి

చైనా అయుధాల దిగుమతిపట్ల హెచ్చరిక

కోహిమా, జూన్ 18— చైనా నుంచి ఆయుధాల దిగుమతికి దగ్గ ప్రత్యేకమైన వ్యక్తి విప్లవకారులైన జపంలో తమ ప్రభుత్వం ప్రస్తుతం ఆదుకొనివున్న పక్షంలో కూడా మీరూ మీ మద్దతుదారులు మరి నాగ భూమి ముఖ్యమంత్రి శ్రీ టి.ఎన్. అంగామి నేడు హెచ్చరించారు.

విదేశాల నుంచి ఆయుధాల దిగుమతి రాష్ట్రం ఎవరూ చేస్తుందాన్ని దాగుడుగా ఉల్లంఘించకుండునని అయన అన్నారు.

పేకింగ్‌లో ప్రబలుతున్న అరాజకం

హాంకాంగ్, జూన్ 18—పేకింగ్ లోను, చైనా రాష్ట్రాలలోను అరాజకం అంతమొందుతున్నదని, చైనాలో వర్తకులు వర్తకానికి చెందిన కమ్యూనిస్టులను ప్రస్తుతం పేకింగ్ పయనం జరుగుతున్నదని రేడియో వార్తాసంస్థ తెలియజేసినట్టు ప్రకటించింది.

సాంస్కృతిక విప్లవంవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని తెలిసి, తమకు రెండు దశాబ్దాల వరకు పేకింగ్ పట్ల ఎట్టి భయం వాషింగ్టన్‌కు వుండదని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

గత రెండు సంవత్సరాలుగా చైనీస్ ఉన్నత విద్యా సంస్థల నుంచి లక్షలాది విద్యార్థులు కాలేజీ, మొత్తం విద్యా వ్యవస్థ స్థంభించి పోయినదని జూన్ పేర్కొనింది. పేకింగ్ నగరం లోను, ఇతర రాష్ట్రాలలోను అరాజకం ప్రబలింది.

కొహిమా, జూన్ 18— తన ప్రజలకు, ప్రత్యేకించి నాగ వేర్పాటువాదులకు మధ్య ఇప్పటికి నడుస్తున్న శత్రుత్వం ఇకనైనా సమసిపోవాలని, ఇరువైపుల సంఘర్షణ అంతర్యుద్ధం రాష్ట్రంలో నిర్మాణ పరిస్థితి దెబ్బతీయడానికి అవకాశం ఇవ్వరాదు అని శ్రీ ఎన్. కె. సెమా విన్నవించారు.

తారాపోర్ వాలాపై కోర్టులో అభియోగం

నిధుల దుర్వినియోగం, మోసపు లెక్కల నిర్వహణలపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— గతించిన నిజాం నవాబు ఆర్థిక సలహాదారు, నిజాం సహాయనిధికి మాజీ కార్యదర్శి అయిన జాన్ బహదర్ తారాపోర్ వాలాపై అరవనగర మెట్రోపాలిటన్ శ్రీ జి. జనార్దన్‌రెడ్డి మోసపు లెక్కల నిర్వహణ, నిధుల దుర్వినియోగం వంటి నేరాలను ఆరోపించారు.

అయితే ముద్దాయిపై ఐ. పి. సి 420 చట్టం కింద క్రిమినల్ అభియోగాన్ని స్వీకరించలేదు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ముద్దాయి సికింద్రాబాద్ కాగితపు మిల్లులకు నిజాం నిధికి చెందిన 9,416 షేర్లను 70,272 రూపాయలకు ఇండియన్ రెస్టోరా మూవతకి కిందట 1955 లో అమ్మి దుర్వినియోగం చేసినట్టు తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నించినట్టు నేడు అనుమతి నిచ్చింది.

ఉరుగ్వేలో అత్యయిక పరిస్థితి

మాంటివిడియో, జూన్ 18— [illegible] యిన్ ప్రభుత్వం నేడు జారీయ అత్యయిక పరిస్థితిని ప్రకటించింది.

నిన్న రాత్రి విద్యార్థులను, పోలీసులను మధ్యజరిగిన హింసాయుత సంఘర్షణల అనంతరం ప్రభుత్వం ఈ చర్యకు పూనుకొన్నది.

మంత్రివర్గం ప్రత్యేక సమావేశం అనంతరం ఈ ప్రకటన జరిగింది.

"కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనకు కృషి"

దేశంలో జోనల్ స్థాయిలో నాలుగు సమావేశాల నిర్వహణకు కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 18— కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవన కృషికి గైకొనవలసిన చర్యలను గురించి చర్చించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతోను, ఇతర సీనియర్ నాయకులతోను మండల స్థాయిలో సమావేశాల నిర్వహణకు ఒక సమగ్ర కార్యక్రమాన్ని కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ సంఘం రూపొందించింది.

గత జనవరి నెలలో హైదరాబాద్ కాంగ్రెసు సమావేశం మరిగిన వెంటనే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఏర్పాటుచేసిన ఈ కమిటీ బొంబాయిలో ఈ నెల 28, 29 వ తేదీలలో సమావేశం కానున్నది.

బొంబాయి,మహారాష్ట్ర, గుజరాత్,గోవా, మధ్యప్రదేశ్ నుంచి ఎన్నికచేయబడిన కొందరు సీనియర్ కాంగ్రెసు నాయకులు, కమిటీ సభ్యులతోపాటు ఈ చర్చలలో పాల్గొంటారు.

ఈ సమావేశం మరిగిన తరువాత, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, మణిపూర్, త్రిపుర, బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను తమలోనే నిమిత్తం మరొక సమావేశం కలకత్తాలో జరుగుతుంది.

మూడవ సమావేశం బెంగుళూరులో జరుగుతుంది. దానిలో కేరళ, ఆంధ్ర, మైసూరు, తమిళనాడులకు చెందిన సీనియర్ కాంగ్రెసు నాయకులు పాల్గొంటారు.

ఆఖరి సమావేశం చండీఘర్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి జమ్మూ-కాశ్మీర్, పంజాబు, హరియానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, హిమాచల

కోటఉరట్ల సమితిలో ఐదు పాఠశాలలకు కొత్తగా భవనాలు

—అమెరికావారి సహాయంతో నిర్మాణం

కోటఉరట్ల, జూన్ 14— "స్కూల్ పార్టనర్‌షిప్ కార్యక్రమం" కింద అమెరికాలోని అయిదు వేర్వేరు పాఠశాలల విద్యార్థులు విశాఖజిల్లా కోటఉరట్ల సమితిలోగల అమెరికన్ కాంతిదళ సభ్యులద్వారా అందచేసిన ఆర్థిక సహాయం రు 37,500 లతోపాటు పంచాయతీలనుంచి ప్రజా సహకారంగ పొందిన రు 27,500 లు కలిపి మొత్తం రు 65 వేల విలువగల అయిదు పాఠశాలలకు కొత్తగా భవనాలను మల్లుతూపాలవట్టం, పాపిరాజుకొత్తపల్లి, ఇల్లూరు, మాంకవరపాలెం, పాములవాక గ్రామాలలో నిర్మించారు.

మొదటి మూడు భవనాలను ప్రభుత్వం చీఫ్‌విప్ రాజా సాగి సూర్యనారాయణరాజు, మిగిలిన రెండింటిని కాంతిదళ సభ్యులు శ్రీ తోనాల్డ్ గోయెట్ జింగర్, లయన్ సతి ప్రారంభించారు.

శ్రీ సూర్యనారాయణరాజు అమెరికా విద్యార్థులు చేసిన ఆర్థిక సహకారానికి గ్రామప్రజలు, విద్యార్థుల తరఫున అభినందనలు తెలిపారు.

సమితి అధ్యక్షులు శ్రీ అంకంరెడ్డి సూరిరాజు, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. సత్యనారాయణ రాజు, బ్లాకు జనసంబంధ శాఖ సహాయాధికారి శ్రీ జి. సీతారామయ్య, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ డి. నరసింహమూర్తి ప్రభృతులు ఈ కార్యక్రమం గురించి, సహాయ మొసగిన అమెరికా పాఠశాలల విద్యార్థుల గురించి వివరించారు.

నిండు ప్రాణం విలువ ఎంత?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— తూర్పుగోదావరి జిల్లాలోని ఒక హైరోడ్డులో ఒక మనిషి నుంచి 75 రూపాయలు ఖరీదుచేసే పాత సైకిల్‌ను, వంద రూపాయల నగదును అపహరించడంకోసం అతనిని దారుణంగా హత్యగావించిన విషాద సంఘటన ఒకటి నిన్న ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి తెలియవచ్చింది.

పోలీసులకు అందిన సమాచారం ప్రకారం తూర్పు గోదావరి జిల్లాలోని జగ్గంపేటకు చెందిన ఎస్. బాబూరావు బి.ఎస్.టి.రోడ్డుపై జగ్గంపేట సమీపంలో మరణించి పుండగా కనుగొనడం జరిగింది. పోలీసులు దర్యాప్తు జరపగా ఇద్దరు వ్యక్తులు అతని నుంచి పందరూపాయల నగదును, పాత సైకిల్‌ను దోచుకొనడానికి అతనిని హత్య గావించినట్టు తెలియవచ్చింది.

మద్రాసులో మరొక అగ్ని ప్రమాదం

110 ఇండ్లు దగ్ధం

మద్రాసు, జూన్ 14— మద్రాసు నగరంలోని ఉత్తర ప్రాంతంలో వున్న వ్యాసార్పడిలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో 110 ఇండ్లు దగ్ధమయ్యాయి. అగ్ని మాపక దళానికి చెందిన ఇద్దరు సిబ్బందితో సహా తొమ్మిదిమంది వ్యక్తులకు శరీరం కాలగా, వారిని అసుపత్రిలో చేర్చారు.

మంటలను అదుపులోకి తేవడానికి అగ్ని మాపక దళ సిబ్బందికి సుమారు అయిదు గంటల కాలం పట్టింది.

నిన్న అగ్నిప్రమాదంసంభవించిన వ్యాసార్పడిలో, నిన్న కూడా 700 ఇండ్లు దగ్ధమయ్యాయి.

అమలాపురంనుంచి కాకినాడకు సరాసరి టెలిగ్రాం లైను

—రాజోలుకు కూడా కొత్తగా సౌకర్యం

("ఆంధ్రజ్యోతి"విలేకరి) అమలాపురం, జూన్ 14—

అమలాపురం నుంచి కాకినాడకు ఆంబాజీపేట, కొత్తపేట, గోపాలపురం మీదుగా కలిపిన సరాసరి టెలిగ్రాం లైను పురస్థానిక మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ సల్లా రెడ్డినాయుడు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

కాకినాడకు సరాసరి టెలిగ్రాం లైను అవశ్యకత గురించి అమలాపురంలోనివివిధ సంస్థల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని ఈ లైన్‌ను వేయడం జరిగినది.

శ్రీయుతులు గొర్తి సూర్యనారాయణ, వచ్చిగోళ్ళ కృపానందరావు, డాక్టరు పి.ఎస్. రావు, పాలెపు సూర్యనారాయణమూర్తి తదితరులు టెలిగ్రాఫ్ డైరెక్టరు శ్రీ రాయుడుకు, ఆంధ్ర పోస్టు మాస్టర్ జనరల్‌కు, రాజమండ్రి డివిజనల్ ఇంజనీరుకు టెలిగ్రాంల ద్వారా అభినందనలు తెలియచేశారు.

ప్రారంభోత్సవానికి రాజమండ్రి సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎ. శేషగిరిరావు, ప్రస్తుత ఆఫీసరు శ్రీ పహ్మద్ యూనిస్, అమలాపురం ఇంజనీరింగు సూపర్‌వైజరు శ్రీ కె. సూర్యనారాయణ ప్రభృతులు హాజరయారు.

రాజోలుకు

అమలాపురం నుంచి రాజోలుకు, నగరం గ్రామానికి సరాసరి టెలిగ్రాం లైనుకు కూడా శ్రీ రెడ్డినాయుడు ప్రారంభోత్సవం చేశారు.

లోగడ రాజోలుకు అమలాపురం నుంచి టెలిగ్రాం వెళ్ళవలెనంటే, అమలాపురం నుంచి రాజమండ్రిమీదుగా కాకినాడ వెళ్ళి వచ్చేది.

అమలాపురం నుంచి రాజోలుకు సుమారు 22 మైళ్ళ దూరం.

వివిధ సంస్థల ప్రతినిధులు ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన ఫలితంగా, ప్రజావసరాల దృష్ట్యా అధికారులు కోనసీమలో టెలిగ్రాం, టెలిఫోన్ సౌకర్యాల పునర్వ్యవస్థీకరణలో ఈ సదుపాయాన్ని కలుగచేశారు.

చల్లపల్లి

అమలాపురం తాలూకా చల్లపల్లి లోగల పోస్టాఫీసులో టెలిఫోను పబ్లికాల్ ఆఫీసును శ్రీ కె. సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ

ఫస్ట్ ఎం. బి. బి. ఎస్. పార్ట్-11 పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 14—1968 మే నెలలో జరిగిన ఫస్ట్ ఎం. బి. బి. ఎస్. పార్ట్—11 ఆర్గానిక్ కెమిస్ట్రీ పరీక్షలో దిగువ రిజిస్టర్ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర యూనివర్శిటీ ఏగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రకటిస్తున్నారు :

పార్ట్ II ఆర్గానిక్ కెమిస్ట్రీ

ఉత్తీర్ణులు: 156 57 59 60 62 63 64 65 66 69 70 71 73 74 75 76 77 78 80 81 82 83 84 85 86 87 87-ఏ 88 89 90 91 92 93 94 486 87 90 91 93 94 95 96 97 99 500 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 16 17 18 19 20 22 23 24 25 26 27 28 29 30 31 32 33 35 36 37 38 39 41 42 43 44 45 46 48 51 నుంచి 59 62 63 65 66 67 69 71 నుంచి 74 76 935 37 38 39 41 నుంచి 44 46 నుంచి 59 61 నుంచి 69 72 నుంచి 79 81 నుంచి 83 85 నుంచి 90 992 నుంచి 1008 10-ఏ 11 నుంచి 14.

ఈ దిగువ నెంబర్లగల అభ్యర్థులు ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు : 550 575 940 980.

శ్రీ నాయక్‌తో అఖిల భారత ఉపాధ్యాయ సమాఖ్య చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— భారత ప్రభుత్వ విద్యావిషయాల సలహాదారు శ్రీ జి. పి. నాయక్‌ను అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య అధ్యక్షులు శ్రీహీరాలాల్ పట్వారీ, శ్రీ వి. శేషయ్య, కార్యదర్శి కె. జనార్దనరావు ఇటీవల కలుసుకుని వివిధ రాష్ట్రాలలో ఉపాధ్యాయుల ఇబ్బందులను తెలియజేశారు.

150-250, 250-300, 220-400, 400-500 స్కేలుల్లకు పైగల సిఫారసు చేయబడిన స్కేలుల్లకు కలవుభత్యం పెంచకపోతే కొఠారి కమిషన్ సిఫారసు చేసిన స్కేలుల్లకు కాలదోషం పట్టుతుందని శ్రీ నాయక్‌కు ప్రతినిధి వర్గం తెలియజేసినట్టు శ్రీ జనార్దనరావు ద్వారా తెలుస్తున్నది.

ప్రతినిధివర్గం అభిప్రాయాలతో పరిశీలిస్తామని కమిషన్ స్కేలుల్లు తయారు చేస్తున్నప్పుడు నివేదిక అనంతరం ధరలు పెరుగగలవని ఊహించవలేదన్నారు.

ఆర్థిక సంఘం ద్వారా వచ్చే వనరులను అన్ని రాష్ట్రాలు ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచేందుకు ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలలో పాఠశాలకో పాఠ్యాయులకు 125-300 స్కేలు కేంద్ర ప్రభుత్వ కలవుభత్యం ఇస్తున్న సంగతిని ప్రతినిధివర్గం శ్రీ నాయక్‌కు తెలియచేసింది.

ఇండియాలో అతివేగంగా నడిచే రైళ్ళు

న్యూఢిల్లీ, జూన్ 14— గంటకు 120 కిలో మీటర్ల వేగంతో నిన్న ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి కలకత్తాకు ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణం చేసింది.

మొత్తం 1441 కిలోమీటర్ల దూరం 17-30 గంటలలో ఈ ప్రత్యేక రైలు చేరింది. దానితో అతివేగంగా రైళ్ళను నిర్వహించే పథకం మొదలయింది.

ఈ రైలులో ప్రయాణీకులు లేరు.

ఉత్పత్తి స్థానాలలో సరకులకు అగ్‌మార్క్ పద్ధతి

తెనాలి కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, జూన్ 14—

ఉత్పత్తి స్థానాలలో సరకులకు అగ్‌మార్కు పద్ధతిని అమలు జరిపేట్టు శాసించవలెనని మొన్న ఇక్కడ జరిగిన కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ సభలో ప్రభుత్వానికి సూచించారు.

తెనాలి కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు మరియు 14వ వార్షిక మహాసభ శ్రీ కన్నెగంటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ పువ్వాడ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "అన్ని రంగాలలోను అవినీతి తాండవిస్తున్నది. వర్తకరంగంలో కూడ ప్రస్తుతి. కాని వర్తకులు మేము. సమాజం మేలుగా చూస్తున్నారు. అమాయకులైన వర్తకులు శిక్షింపబడి, ఏ నాయకులు కూడ పాపభీతి చూపించడంలేదు" అన్నారు. శ్రీ పువ్వాడ కోదండరామయ్య కూడా సభలో మాట్లాడారు.

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఆవేదనపడ్డారు. "వర్తకులను దొంగలని ఎందుకంటున్నారో అర్థం కావడంలేదు. కల్తీ నిరోధకచట్టం వర్తకుల పాలిటి సమస్యగా తయారయింది. శిక్షించబడ్డ కుటుంబాలు నాశనమవుతున్నాయి. రాయబారాల ద్వారా, ఎన్నో విధాలుగా, ఇన్స్పెక్టుగా కృషిచేస్తున్నాం, ఎప్పటికప్పుడు ఆలోచిస్తామని చెప్పేరు. కాని ఈ సమస్య పరిష్కారం జరగడంలేదు" అని విమర్శించారు.

"కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కల్తీ నిరోధక చట్టాన్ని అమలుపరచడంలో చాలా లోపాలు వున్నాయి. సవరణలు చేయవలసినవి చాలా వున్నాయి. కల్తీ జరిగేదోట్ల చట్టాన్ని విస్మరిస్తున్నారు. అమాయకులకు నేరంమోపి జరిమానాలు, కారాగార శిక్షలు విధిస్తున్నారు. చట్టంలో నిర్ణయించిన ప్రమాణాలు ఈనాడు పుస్తకాలలో లేవు. ప్రకృతిలో వైపరీత్యాలు వచ్చినందుకు ప్రమాణాలు మారిపోయాయి. అట్టి మార్పులకు వర్తకులు బాధ్యులు కాదు. ఈ విషయాన్ని ప్రభుత్వం

(మిగతా 1వ కాలంలో)

ఆకాశవాణి

ఆదివారం జూన్ 16

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపేటలు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లములో వార్తలు, 8.30 తొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమము, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లములో వార్తలు, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 3.00 నాటిక 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గొల్లకలాపం, 6.45 వెలుగుబాట, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 సరసవినోదిని — సమస్యాపూరణం, 8.25 విరామ సంగీతం, 8.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.00 సంగీత కచేరి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (7.40 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లములో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 ప్రతిమ నాటిక, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పెలుగుబాట, 7.30 చిత్రసీమ, 7.45 పుస్తకసమీక్ష 7.55 విరామ సంగీతం, 8.15 ఈ మానుషపాట, 8.20 నగరవాణి, 8.30 చిత్రసీమ, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.40 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి

238 మీ (10.60 కిలోహెర్జ్)

మ॥ 2.00 చిత్రపటాలు, 2.10 ఉర్దూలో వార్తలు. 2.20 సుగంసంగీత్, 2.30 బచ్చోంకేలియే, 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

408.7 మీ (730 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్య సంగీతం, 7.30 చిత్రగానం, 10.15 వాద్య సంగీతం, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 గాత్రం 12.30 సూర్యకాంతి, 1.00 వీణ, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, 3.30 నాటిక 5.30 మెలిశై .5.45 వాద్యసంగీతం, వేణువు 6.00 విరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, వాణిజ్యవార్తలు, 6.30 వాద్య సంగీతం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.45 రేడియో న్యూస్‌రీల్, 9.00 ఆంగ్లములో వార్తలు, 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ పలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 మద్రాస్ ఎ పలె, 8.45 అటవిడుపు, 9.30 కళారంగం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 నాటిక, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ పలె, 7.00 తెలుగులోవార్తలు, 7.30 గీతమాలిక, 8.00 మద్రాస్ ఎ పలె, 8.45 ఇతరప్రాంత సంగీతం, 9.00 ఆంగములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలేగా 10.30 ఆంగ్లంలోవార్తలు, 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

కాలికట్ సమీపంలో బస్ ప్రమాదాలు

30 మందికి గాయాలు

కాలికట్, జూన్, 14— కాలికట్ చుట్టుపట్ల మొన్న జరిగిన మోటార్ ప్రమాదాలలో సుమారు ముప్పైమంది గాయపడ్డారు.

కోడువల్లి - కాలికట్‌ల మధ్య తిరిగే ప్రైవేటు సర్వీస్‌బస్ మెడికల్ కళాశాల సమీపంలో తల్లకిందులు కావడంతో 25 మంది గాయపడ్డారు. అందులో అయిదుగురిని ఆస్పత్రిలో చేర్చారు. మిగిలినవారికి ప్రథమ చికిత్సచేసి పంపించారు.

ఇక్కడకు సమీపంలోని నాదపురంలో నిలబడి ఉన్న బస్‌ను మరి ఒక సర్వీస్‌బస్ ఢీకొనడం మూలంగా ముగ్గురికి స్వల్ప గాయాలు తగిలాయి అదేస్థలంలో మరి రెండు సర్వీస్ బస్సులు ఢీకొనగా జరిగిన ప్రమాదాలలో ఒక వ్యక్తి గాయపడ్డారు.

తమ రాజకీయ పరిస్థితిపై కాంగ్రెసు భ్రమలు

శ్రీ రాజేశ్వరరావు వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14— "దేశంలో రాజకీయ పరిస్థితి మాకు అనుకూలంగా మారింది. ప్రజలు తిరిగి మావైపే మొగ్గుచూపుతున్నారు. సంక్షోభం అంతా గడచింది" అన్న కాంగ్రెసు వర్గాలలోని అభిప్రాయాలన్నీ భ్రమజనితాలేనని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు.

కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ సమావేశంలో "దేశంలో రాజకీయపరిస్థితి"పై చర్చిస్తూ ఆయన ఈ విధంగా వ్యాఖ్యానించారు.

ఈ అయిదు రోజుల సమావేశంలో శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పైస్వామిరెడ్డి, ఎం. ఎ. రాజీగార్లను అధ్యక్షవర్గానికి ఎన్నుకున్నారు.

ఈ సమావేశం మొన్న ప్రారంభమైంది.

"కాంగ్రెసులో ఏర్పడిన సంక్షోభం పైపైదిగాని తాత్కాలికమైన పరిణామ దశగాని కాదు. గత ఇరవయ్యేళ్ళనుంచి పెట్టుబడిదారి విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెసు పార్టీలో ఏర్పడిన సంక్షోభం చాలా పటిష్ఠమైనది. అనుసరిస్తున్న విధానాల నుంచి జనించినది" అని అయన అన్నారు.

ప్రంట్ ప్రభుత్వాల గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ప్రస్తుత పరిస్థితుల పరిధిలోనైనా ప్రజలకు సహాయం చేసే విషయానికి సంబంధించినంతవరకు ప్రంట్ ప్రభుత్వాలన్నీ తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలి. ఈ ప్రత్యామ్నాయమైన సూతన పథాన్ని అనుసరించడానికి ప్రజలను ప్రంట్ ప్రభుత్వాలు ఉద్దీపించాలి."

ఈ సందర్భంలోని అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని ముఖ్యంగా కేరళలో నాయకత్వాన్ని విమర్శిస్తూ కార్యక్రమాన్ని మెరుగుపరచి సాధ్యమైనంత మేరకు ప్రజలకు సహాయం చేయడానికి బదులు ప్రంట్ ప్రభుత్వాన్ని భగ్నం చేసి తమ తప్పులను మరొకరిపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని శ్రీ రాజేశ్వరరావు విమర్శించారు.

అల్పసంఖ్యాకవర్గాలు, ఆదిమజాతులు, దళిత జాతులు, వెనుకబడిన తులాలు జాతుల వారి సంక్షేమానికి కమ్యూనిస్టు పార్టీ ఈ సవాలును కృతనిశ్చయంతో ధైర్యంగా ఎదుర్కొనాలని అన్నారు.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

28-6-1968 సంచికనుండి

హరివిల్లు

రచన: శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి

రంగుల్లో మల్లెపూలు, మంచుపూలు, వీణలు, వనగండి

ఎరువుల విషయంలో ఉత్తమ న్యాయనిర్ణేత లిచిన



వాడకందారు డొక్కడే !

అని కృష్ణాజిల్లా, మండవల్లి వాస్తవ్యులు శ్రీ కె. నాగయ్యగారు అంటున్నారు.

ఇవాళ ఎరువుల వ్యవహారం సర్వసాధారణ మయింది. వాటిని గురించి ఎందరో విరివిగా వ్రాస్తున్నారు. ఏదానికి చదకట్టే పరిజ్ఞానాన్ని ఎరువుల మంచి - చెడు నిర్ణయించాలి. అంచేతనే అనుభవాన్నిబట్టి నేను సుఫల ఒకరకం ఎరువుగా ఎంచుకొన్నాను. సుఫలను ఉపయోగించాను. అది మొక్కని మొదటే పట్టుచేసి ఏపుగా ఎదగడానికి ఉపకరిస్తుంది! దాంతో పైరు బలంగా ఆరోగ్యంగా ఎత్తుగా పెరుగుతుంది!

సుఫలలో నైట్రోజన్ ఫాస్ఫేట్ వగైరా పోషక పదార్థాలున్నాయని వాడు చెబుతారు. నా కవన్నీ తెలిసు. కాని ఒక్కవిషయం స్పష్టంగా నాకు తెలుసు! సుఫలవల్ల ఏనాడూ ఎదగకుండా అడికపండ నాకు దక్కింది! ధాన్యలక్ష్మి నా నట్టింట తాండవ మాడింది!

సుఫల 20:20

[అమోనియం నైట్రేట్ ఫాస్ఫేట్] విశేషాలు

నైట్రోజన్ 20 శాతం	ఫాస్ఫేట్ 20 శాతం	అనుబంధ మైక్రో పోషక పదార్థాలు
• 48 శాతం నైట్రోజన్ నైట్రేట్ రూపంలో లభించడంవల్ల పైరు శీఘ్ర గతిని పెరగడానికి తోడ్పడుతుంది. • 52 శాతం నైట్రోజన్ అమోనికల్ రూపంలో లభించడం వల్ల పైరు నిరంతరాభివృద్ధికి ఉపకరిస్తుంది.	• మొత్తం నూరుశాతం P_2O_5 30 శాతం (P_2O_5) ద్రావణీయ రూపంలో లభిస్తుంది.	• గంధకం SO_3 గా 1 శాతం. మెగ్నీషియం ఆక్సైడ్ సుమారు 1.76 శాతం. • కాల్షియం - కాల్షియం ఆక్సైడ్‌గా సుమారు 14 శాతం.

మా అనుమతి పొందిన డీలర్ల వద్ద మీకు కావలసిన ఉచిత సూచన పరీక్ష, వ్యావసాయిక సంప్రదింపులు లభిస్తాయి.

వివరాలకు —

ప్రాంతీయ కార్యాలయం,

బ్రాంబే యూనిట్, ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,

5-10-170 పత్తర్‌ఘట్టా రోడ్డు, హైదరాబాదు, ఫోను 37010.

సుఫల

లక్ష్మి : రాముకి యిది పరాయి యిల్లనే భావం రానీయకండి. అతని ఆలనా పాలనా నేను చూసుకుంటాను.

7 వ వారం

దర్శకత్వం: A.C. త్రిలోకచందర్ MA. మాటలు D.V. నరసరాజు BA.

గాంధీజీ ఆశయాలను వమ్ము చేసే ధోరణులు

ఆదిలోనే తొలగించివేయవలెనని ఏలూరు సభలో శ్రీ సంజీవయ్య ఉద్బోధ

ఏలూరు, జూన్ 14—

గాంధీజీ ముఖ్య ఆశయాలయిన స్వదేశీ, జాతీయభాష, హిందు-ముస్లిం సమైక్యత, అస్పృశ్యతా నివారణ స్వరూప స్వభావాలను వమ్ముచేసే ధోరణులను ఆదిలోనే తొలగించివేయవలెనని మొన్న ఇక్కడ శ్రీ దామోదరం సంజీవయ్య యువకులకు ఉద్బోధించారు.

అఖిల భారత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య పశ్చిమ గోదావరి జిల్లా యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, అభివృద్ధి నిరోధకమైన, జాతీయ సమైక్యతకు భంగం కలిగించే ధోరణులు తలయెత్తుతున్నందుకు తమ తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు.

కాంగ్రెసు ఆశయాలపట్ల, సంస్థపట్ల విశ్వాసం లేనివారు వెంటనే పార్టీ నుంచి వైదొలగడం మంచిదని అయన హెచ్చరించారు.

విద్య, వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన అభివృద్ధిని శ్రీ సంజీవయ్య వివరించి, కాంగ్రెసు దేశానికి సుస్థిరమైన పరిపాలనా యంత్రాంగాన్ని ఇవ్వగలిగినదని స్పష్టం చేశారు.

సమావేశానికి శ్రీతుందర వెంకట్రావయ్య అధ్యక్షత వహించారు. పార్లమెంట్ సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ, సర్వశ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం వి. వెంకటనారాయణ కూడా సమావేశంలో ఉపన్యసించారు.

బహిరంగసభ

చైనా దురాక్రమణ దృష్ట్యా జాతీయ సమైక్యతకు ప్రాధాన్య మివ్వవలెనని, భాషా వివాదం, హిందు-ముస్లిం విభేదాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం చేకూర్చగలవని, దేశరక్షాన్ని పూర్తిగా నిర్మూలించి సోషలిజం ఆశయాలను నెరవేర్చవలెనని బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య అభిభాషించారు.

ఈ సభకు శ్రీ కె. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. చిన వెంకయ్య కూడా సభలో ఉపన్యసించారు. దుగ్గిరాల, ఏలూరు యువజన సంఘాలవారు శ్రీ సంజీవయ్యకు స్వాగత పత్రాలను సమర్పించారు. శ్రీ జి. కృపలానీ వందన సమర్పణం చేశారు.

సభలో శ్రీ ఎం. దుర్వాసమహర్షి హాజరుకూడా శ్రీ సంజీవయ్య తమ జీవితాన్ని హరిజనుల సంక్షేమానికి అంకితం చేయవలసిందిగా అభ్యర్థించారు.

తెనాలి తాలూకా

తెనాలి, జూన్ 14— కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య తెనాలి తాలూకా తురుమెళ్ళ, పెరవలి, కొలకలూరు గ్రామాలలో మొన్న పర్యటించారు.

తురుమెళ్ళలో శ్రీ సంజీవయ్యను ఊరేగించారు. శ్రీ నన్నపనేని వెంకట్రావు అధ్యక్షతన హరిజనవాడలో బహిరంగసభ జరిగినది. హరిజన క్రైస్తవ సంఘంవారు శ్రీ సంజీవయ్యకు సన్మానపత్రం సమర్పించి, బంగారపు టుంగరం బహూకరించారు.

సభలో శ్రీ సంజీవయ్య ఉపన్యసిస్తూ కాంగ్రెసేతర ప్రభుత్వాల ఉనికిని విమర్శించారు.

అంబేద్కరు జయంతి

పెరవలిలో జరిగిన డాక్టరు అంబేద్కరు జయంతి సభలో శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ దళిత జాతుల నాయకుడుగా, రాజ్యాంగ రచయితగా డాక్టరు అంబేద్కరు సేవలను ప్రస్తుతించారు.

సభకు శ్రీ ఎస్. వెంకట్రావు అధ్యక్షత వహించారు. అమృతలూరు సమితి అధ్యక్షులు శ్రీ జొన్నకూటి అదినారాయణ సభను ప్రారంభించారు. శ్రీ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి స్థాపన

శ్రీ సంజీవయ్య కొలకలూరు వెళ్ళి, అక్కడి రైతులకు, హరిజన క్రైస్తవులకు మధ్య గత వారం పది రోజులుగా వున్న అశాంతి పరిస్థితులకు గల మూలకారణాలను తెలుసుకొని, శాంతి స్థాపనకు కృషి చేశారు.

గ్రామీణులు, హరిజనులు బయటివారి ప్రమేయం లేకుండానే సామరస్యంగా వర్తించవలెనని, తద్వారా ప్రశాంత పరిస్థితులను నెలకొల్పవలెనని శ్రీ సంజీవయ్య హితవు పలికారు.

ఉభయపక్షాలవారు శాంతి స్థాపనకై శ్రీ సంజీవయ్యకు వాగ్దానం చేశారు.

శ్రీ వెంకట్రావు అధ్యక్షతన అదిద్ టాకీస్‌లో జరిగిన సభలో శ్రీ సంజీవయ్య ఉపన్యసించారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2
Editor: Narla Venkateswararao



ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్
(ద. మ. రై ల్వే)
వెంకటరాయపురం - తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్
గ్రామ్స్ : "షుగర్సు"
(స్థాపితం : 1947)
ఫోనులు : 26 & 91. రెండు లైనులు
తణుకు
ఉత్పత్తిదారులు
తణుకు వద్ద ఫ్యాక్టరీలలో
షుగర్
ఇండస్ట్రియల్ ఆల్కహాల్
డినేచర్డు స్పిరిట్స్
ఎసిటిక్ ఎన్‌హైడ్రైడ్
ఎసిటిక్ ఏసిడ్
ఎథిల్ ఎసిటేట్
సోడియం ఎసిటేట్
మేనేజింగు ఏజంట్సు :
రంగారావు & కం.,
తణుకు
ఉత్పత్తిదారులు
కొవ్వూరు వద్ద ఫ్యాక్టరీలలో
సూపర్ ఫాస్ఫేటు
సల్ఫ్యూరిక్ ఏసిడ్
క్లోరిన్
హైడ్రోక్లోరిక్ ఏసిడ్
కాస్టిక్ సోడా
(లై, సాలిడ్, ఫ్లేక్స్)